RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 02 సంచిక : 360 శుక్రవారం 21-11-2025 పేజీలు : 8

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి మేం ఇక్కడ అరెస్టులు చేయడం లేదు



తాము కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని స్పష్టీకరణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి తాము ఇక్కడ అరెస్టులు చేయడం లేదని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో ఇకపై కేసీఆర్ అనేది గతమని ఆయన అన్నారు. ఆయన శకం ముగిసిందని, భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని, ఈ విషయం ప్రజలకు అర్థమైంది కాబట్టే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని వ్యాఖ్యానించారు.

# పెరిగిన గజగజ.. జనం విలవిల



**8 ఏళ్ల తర్వాత తొలిసారి అత్యంత చల్లగా నవంబర్.. వచ్చే 2 రోజులు మరింత గజగజ!**

రాష్ట్రంలో దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత తొలిసారి నవంబర్‌లో గరిష్ఠ చలి తీవ్రత కనిపిస్తుంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిల కంటే భారీగా తగ్గిపోయాయి. ముఖ్యంగా కోమురంభీమ్ అసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలు ఈసారి రికార్డు స్థాయిలో టెంపరేచర్ నమోదు అయ్యింది.. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత తొలిసారి నవంబర్‌లో గరిష్ఠ చలి తీవ్రత కనిపిస్తుంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిల కంటే భారీగా తగ్గిపోయాయి. ముఖ్యంగా కోమురంభీమ్ అసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలు ఈసారి రికార్డు స్థాయిలో టెంపరేచర్ నమోదు అయ్యింది. వాతావరణ శాఖ ప్రకారం.. రాబోయే 48 గంటల్లో కూడా ఈ చలి కొనసాగే అవకాశం ఉంది. ఈసారి నమోదవుతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు 2018 నవంబర్‌కాలం శీతలతకు సరితూగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. వచ్చే రెండు రోజులు కూడా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణంకంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని ముందస్తు హెచ్చరికలు వచ్చాయి. అసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సాంగమెదక్, కమారెడ్డి జిల్లాల్లో మరింత చలి ప్రభావం కొనసాగుతుందని వాతావరణశాఖ అంచనా. ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచిస్తున్నారు.



2



## ఇకపై బోర్డర్‌లో నో మోర్ గేమ్స్..

- ఏవోబీని షెల్టర్‌జోన్‌గా మార్చుకునే యత్నం!
- ఆంధ్రా-ఒడిశా బోర్డర్..

షార్ట్‌కట్‌లో ఈ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు..

గత చరిత్ర అని ఇంతవరకూ భావించారు ఏపీ పోలీసులు. అయితే వరుసగా రెండు రోజులు జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లు.. పోలీసుల ఆలోచనను మార్చేశాయి. దీంతో ఏవోబీలో ఇకపై నో మోర్ గేమ్స్ అంటూ వేట మొదలుపెట్టారు. ఈ క్రమంలో అలెర్ట్ అయిన ఏపీ పోలీసులు.. మావోయిస్టులకు బోర్డర్‌లోనే నోఎంట్రీ బోర్డు పెడుతున్నారు.

ఈ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు..గత చరిత్ర అని ఇంతవరకూ భావించారు ఏపీ పోలీసులు. అయితే వరుసగా రెండు రోజులు జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లు.. పోలీసుల ఆలోచనను మార్చేశాయి. దీంతో ఏవోబీలో ఇకపై నో మోర్ గేమ్స్ అంటూ వేట మొదలుపెట్టారు.(వరుస ఎన్‌కౌంటర్లు.. మావోయిస్ట్ అగ్రనేతల కదలికలతో మళ్లీ హైటెన్షన్ మొదలయింది. మంగళవారం (నవంబర్ 18) ఉదయం జరిగిన ఎదురు కాల్పుల్లో మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా ఆరుగురు మవోయిస్టులు హతం కాగా.. మరునాడు బుధవారం ఉదయం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో టెక్ శంకర్‌తో పాటు మరో ఆరుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఏపీలోని వివిధ జిల్లాల్లో తలదాచుకున్న మరో 50 మంది మావోయిస్టులు పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో ఏపీలో మళ్లీ హైటెన్షన్ మొదలయింది. ఏవోబీని షెల్టర్‌జోన్‌గా మార్చుకోవడానికి మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారని.. అందుకోసం ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిని రిక్రూట్‌మెంట్ చేస్తున్నారని పోలీసులు చెబుతున్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టులు ఏపీలోకి తరలిరావడంతో పోలీసుల నిఘా ఒక్కసారిగా పెరిగింది. ఏవోబీతోపాటు తూర్పు గోదావరి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం ఏజెన్సీ ప్రాంతాల్లో భారీగా

మిగతా 2లో

## తెలుగులో మాట్లాడండి: కలెక్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన

- త్వరలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం
- కలెక్టర్లు, మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్
- ఇంగ్లీషులో మాట్లాడే ప్రయత్నం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్
- స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నందున తెలుగులో మాట్లాడాలని సూచన

2లో



## ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్... హాజరైన మోదీ, చంద్రబాబు

- పాట్నాలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం
- నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు

2లో





2లో

## ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి

- ఈ- కార్ రేసింగ్ కేసులో కేటీఆర్ విచారణకు గవర్నర్ అనుమతి
- మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ విచారించేందుకు గవర్నర్ అనుమతి

## ఉక్రెయిన్- రష్యా శాంతి ప్రణాళికకు ట్రంప్ ఆమోదం

- జెలెన్‌స్కీకి షాకిచ్చిన అమెరికా ఉక్రెయిన్, రష్యా శాంతి ప్రణాళికను ఆమోదించిన డొనాల్డ్ ట్రంప్
- ఈ ప్లాన్ రష్యాకు అనుకూలమా?



**అమెరికా :** ఉక్రెయిన్- రష్యా శాంతి ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదించారు. మొత్తం 28 పాయింట్లతో ఈ ప్లాన్ సిద్ధమైంది. ఈ శాంతి ప్రణాళికలో రష్యాను అనుకూలంగా పలు డిమాండ్లను అమోదించాలని ఉక్రెయిన్ పై ట్రంప్ ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. అయితే తమకు ఈ ప్లాన్ అనుకూలంగా ఉండడంతో రష్యా ఇప్పటికే దీన్ని

మిగతా 2లో



2లో

## మావోయిస్టులు హింసా మార్గాన్ని వదిలేస్తున్నారు : రాష్ట్రపతి ముర్ము

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయన్న రాష్ట్రపతి- జన్‌జాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ముర్ము

## ఉగ్రవాదులకంటే వారే డేంజర్ - అది సాధారణ అంశం కాదు: సుప్రీంలో పోలీసులు

- ఉగ్రకేసుల్లో మేధావుల ప్రమేయం మరింత ప్రమాదకరమన్న ఢిల్లీ పోలీసులు



2

# పెరిగిన గజగజ.. జనం విలవిల

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. తదుపరి 48 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదులుతూ మరింత బలపడి ఈ నెల 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

**కొన్ని ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతల కన్నా తక్కువ :** రాబోయే 48 గంటల్లో ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి మరింత బలపడి నైరుతి బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రాగల రెండు రోజుల రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుండి మూడు డిగ్రీల తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది.

**రాష్ట్రం మొత్తం చలితో గజగజ :** కొద్దిరోజులుగా సాయంత్రం 5 గంటలు అయ్యిందంటే చాలు రాష్ట్రం మొత్తం చలితో గజగజా వణికిపోతోంది. ఉదయం 9 గంటలైనా ఆ ప్రభావం కొనసాగుతూనే ఉంది. రాత్రి నుంచి ఉదయం వరకు చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 7 డిగ్రీల సెల్సియస్, సంగారెడ్డి 7.1, ఆదిలాబాద్ 7.7, వికారాబాద్ 8.1, రంగారెడ్డి 8.2, కామారెడ్డి 8.5, సిద్దిపేట 8.6, నిజామాబాద్ 8.9, జగిత్యాల 9, మెదక్ 9.3, నిర్మల్ 9.4, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 9.9 డిగ్రీల సెల్సియస్‌ల వరకు నమోదవుతున్నాయి.

**ఈదురుగాలులు వీస్తుండటంతో చలి తీవ్రత :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత పది రోజులుగా చలి తీవ్రత ఉధృతంగా కొనసాగుతుండగా బుధవారం మరింత అధికమైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాత్రి పూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు చేరగా మిగిలిన జిల్లాల్లో కూడా దాదాపు అదే పరిస్థితి ఉంది. గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు కూడా 27.5 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గటంతో పొద్దంతా కాస్తా చలితో కూడిన వాతావరణం ఉంటోంది. ఉష్ణోగ్రతల తగ్గుదలకు తోడుగా ఈదురుగాలులు వీస్తుండటంతో ప్రజలు చలి ప్రభావానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**గాలిలో పెరిగిన తేమ శాతం :** అధిక వర్షాలతో నేలలు చిత్తడిగా మారి గాలిలోని తేమశాతం పెరగటం, ఉత్తర భారతదేశం నుంచి చలి గాలులు వీస్తుండటం, వాతావరణ మార్పుల ప్రభావంతో నవంబరు మాసంలో సాధారణం కన్నా 2 నుంచి 6 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సాధారణంగా డిసెంబరు నెలలో చలి అధికంగా ఉంటుంది. కానీ ఈ సీజన్‌లో మాత్రం నవంబరు నెల నుంచే చలి పంజా విసురుతోంది.

**భౌగోళిక పరిస్థితి వల్ల :** తెలంగాణలో శీతల గాలుల తీవ్రత ఎక్కువగా ఉండడానికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. ఇందులో ప్రధానమైంది తెలంగాణకు ఉన్న ప్రత్యేకమైన భౌగోళిక పరిస్థితి. ఏపీతో పోలిస్తే తెలంగాణ ఉత్తర, మధ్య భారతదేశానికి కొంచెం దగ్గరగా ఉంటుంది. ఇటీవల ఆ ప్రాంతాల్లో అధిక పీడనం ఏర్పడింది. దాని వల్ల అక్కడి నుంచి చల్లని, పొడి గాలులు దక్కన్ పీఠభూమిపై ఉన్న తెలంగాణ రాష్ట్రం వైపుగా వీస్తున్నాయి. దీంతో చలి తీవ్రత పెరిగింది.

# ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి

**హైదరాబాద్ :** ఈ- కార్ రేసింగ్ కేసులో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతిలిచ్చారు. ఆయనను ఏసీబీ విచారించేందుకు అనుమతులు మంజూరు చేశారు. ఇప్పటికే ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో 4 సార్లు ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. రూ.54.88 కోట్ల నిధుల దుర్వినియోగం కేసులో ఏసీబీ ఈ విచారణ జరుపుతోంది. ఈ కేసులో కేటీఆర్ పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వాలంటూ గవర్నర్‌ను ఏసీబీ అనుమతి కోరింది. ఈ మేరకు గతంలోనే ఏసీబీ లేఖ రాసింది.

దానిని పరిశీలించిన గవర్నర్ తాజాగా కేటీఆర్ విచారణకు అనుమతి జారీ చేశారు. ఈ-కార్ రేసింగ్ కేసులో ఏసీబీ త్వరలోనే ఛార్జిషీట్ దాఖలు చేయనుంది.

**వైదొలగడం వెనుక కారణాలపై ఆరా :** ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌పై 2022 అక్టోబరు 25న ఒప్పందం కుదిరింది. ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్ట్స్ జెన్, పురపాలక శాఖలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు హైదరాబాద్‌లో నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నెక్లెస్‌రోడ్‌లో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. తదుపరి ఏడాది 10 వ సీజన్ నుంచి ఏస్ నెక్ట్స్‌జెన్ అకస్మాత్తుగా తప్పుకుంది. దాంతో ప్రమోటర్‌గా హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ)నే పోషించాలని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశించారు.

**ఈ నిర్ణయంతోనే వివాదం :** ఈ నేపథ్యంలో 2023 అక్టోబరు 54.88 కోట్లను ఫార్ములా-ఈ ఆపరేషన్స్ సంస్థకు హెచ్‌ఎండీఏ నేరుగా బదిలీ చేసింది. ఈ వ్యవహారమే ఇప్పుడు ఈ మొత్తం వివాదానికి తెరలేపింది. హెచ్‌ఎండీఏ బోర్డు, ఆర్థికశాఖ, ఆర్బీఐ అనుమతి లేకుండానే ఈ చెల్లింపులు జరిగాయి. వీటిలోనూ రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. ఈ మేరకు ఏసీబీ విచారణ జరిపింది.

**ఏ1గా కేటీఆర్ :** ఈ చెల్లింపులపై ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏసీబీ గత ఏడాది డిసెంబర్‌లో విచారణ ప్రారంభించింది. రేసింగ్‌లో అవకతవకలపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఇందులో ఏ1గా అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి పేర్లను చేర్చింది.

ఇందులో కేటీఆర్‌ను ఏసీబీ ఇప్పటివరకు 2 సార్లు నోటీసులు జారీచేసి విచారించింది.

ఈ కేసులో మొదట్లో కీలకంగా ఉన్న ఏస్‌నెక్ట్స్‌జెన్ సంస్థ ప్రతినిధులను ఏసీబీ జనవరిలో విచారించింది. ఏస్ నెక్ట్స్‌జెన్ సంస్థ డైరెక్టర్ అనిల్‌ను దర్యాప్తు అధికారులు సుమారు రెండున్నర గంటల పాటు ప్రశ్నించారు.

ఈ కేసులో ఏస్ నెక్స్ట్రజెన్ సంస్థనే రేసు నిర్వహించాల్సి ఉండగా కార్ రేస్‌కు సంబంధించి అనుమతులు పొందేందుకు సమర్పించిన పత్రాలు, బ్యాంకు ఖాతాలకు సంబంధించి వివరాలు గురించి ఏసీబీ అధికారులు ప్రశ్నించారు.

**చిల్లర రాజకీయాలన్న హరీశ్ రావు :** మరోవైపు ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు స్పందించారు. కేటీఆర్‌పై రాజకీయకక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ట అని ఆయన ఆరోపించారు. ఈ ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోందని, ప్రతిపక్ష నేతలను వేధించడమే రేవంత్‌రెడ్డి పనిగా పెట్టుకున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. స్థానికఎన్నికల్లో రాజకీయలబ్ధి కోసం చిల్లర డ్రామాలు చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.

# ఉక్రెయిన్- రష్యా శాంతి ప్రణాళికకు ట్రంప్ ఆమోదం

ఆమోదించింది. ఈ మేరకు ఓ ప్రముఖ అంతర్జాతీయ వార్తాపత్రిక కథనం ప్రచురించింది. అంతర్జాతీయ మీడియా కథనంలో ఏముందంటే? 2022 నుంచి అంటే మూడేళ్లకు పైగా కొనసాగుతోన్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగించేందుకు 28 పాయింట్లతో ఒక శాంతి ప్రణాళికను సిద్ధం చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అమెరికా, రష్యా అధికారులు కలిసి సంయుక్తంగా రూపొందించిన ఈ ప్లాన్ లోని ఎక్కువ పాయింట్లు మాస్కోకు అనుకూలంగా ఉన్నాయి. ఇటీవల ఈ ప్లాన్ ను జెలెన్ స్కీ ప్రభుత్వానికి అందించారు.

ఈ 28 పాయింట్ల శాంతి ప్రణాళికపై యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఉక్రెయిన్ జాతీయ భద్రతాధిపతి రుస్తుమ్ ఉమరోవ్ మధ్య భేటీ జరిగింది. ఈ ప్లాన్ కు అంగీకారం తెలపాలని అమెరికా కోరుకుంటుందని ఈ సందర్భంగా విట్కాఫ్ ఉక్రెయిన్ జాతీయ భద్రతాధిపతిని చెప్పారు. అయితే పలు నిబంధనలను ఉక్రెయిన్ వ్యతిరేకిస్తోంది. ఆ ప్రతిపాదనలను అంగీకరించడం అంటే తమ సార్వభౌమత్వాన్ని వదులుకోవడమేనని అంటోంది. అయితే శాంతి ప్రణాళికను మిత్ర దేశం ఉక్రెయిన్ నిరాకరిస్తున్నా, ట్రంప్ దానికి ఆమోదం తెలిపారు. '

**రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియనుందా?**
**ట్రంప్ ప్లాన్‌లో ఏమున్నాయి?**

అలాగే ఉక్రెయిన్- రష్యా శాంతి ప్రణాళికలోని కొన్ని ప్రతిపాదనలను అంతర్జాతీయ మీడియా తన కథనంలో ఉదహరించింది. ఉక్రెయిన్ తూర్పు డాన్ బాస్ లో ఇప్పటికే తమ నియంత్రణలో ఉన్న ప్రాంతంతో పాటు మిగిలిన ప్రాంతాన్ని రష్యాకు అప్పగించాల్సి ఉంటుంది. అలాగే ఉక్రెయిన్ తన సైనిక బలాన్ని సగానికి సగం తగ్గించుకోవాల్సి ఉంటుంది. ఉక్రెయిన్ రక్షణకు కీలకమైన అమెరికా సైనిక సహాయాన్ని వెనక్కి తీసుకోవాలి. ఉక్రెయిన్ గడ్డపై విదేశీ బలగాలను అనుమతించకూడదు. రష్యా భూభాగంలోకి దాడి చేయగల ఆయుధాలను ఉక్రెయిన్ కు ఎవరూ ఇవ్వకూడదు. ఉక్రెయిన్‌లో రష్యన్‌కు అధికారిక భాషా హోదాను కల్పించాలి.

**శాంతి ప్రణాళిక రూపకల్పనలో పుతిన్ సన్నిహితుడు**

ఈ శాంతి ప్రణాళిక రూపకల్పనలో రష్యా అధ్యక్షుడు పుతిన్ సన్నిహితుడు కిరిల్ దిమిత్రివ్ భాగమయ్యారు. ఈ ప్లాన్ ను దౌత్యంపై పురోగతిని చూపించడానికి ట్రంప్ అధికార యంత్రాగం చేసిన ప్రయత్నంగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. ఈ నిబంధనలను అంగీకరిస్తే ఉక్రెయిన్ తన సార్వభౌమత్వాన్ని వదులుకున్నట్లేనని అంటున్నారు. ఈ శాంతి ప్రణాళిక రష్యాకు అనుకూలంగా ఉందని, పుతిన్ కు చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు.

**జెలెన్స్కీ ఉక్కిరిబిక్కిరి**

మరోవైపు, స్వదేశంలో వెలుగుచూస్తోన్న అవినీతి కుంభకోణాల్లో తన సన్నిహితుల పేర్లు ఉండటంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ రాజకీయంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆయన సహాయకుల్లో పలువురిని వారి పదవుల నుంచి తొలగించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే ఈ రాజకీయ అస్థిరతలను అమెరికా ఒక అవకాశంగా చూస్తోందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలోనే ఈ ప్లాన్ ను ప్రతిపాదించినట్లు తెలుస్తోంది.

**ఫ్రాన్స్‌లో ఆయుధాల కొనుగోలు డీల్**

కాగా, రష్యాతో యుద్ధంలో పైచేయి సాధించేందుకు పాశ్చాత్య దేశాల నుంచి అత్యాధునిక ఆయుధాలను కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతోంది ఉక్రెయిన్. ఇటీవల ఫ్రాన్స్ నుంచి 100 రఫేల్ యుద్ధ విమానాలు కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు రఫేల్ విమానాల కొనుగోలుకు సంబంధించి ఫ్రాన్స్ లో ఇరుదేశాలు ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ మేరకు పారిస్ లోని ఉక్రెయిన్ దౌత్య కార్యాలయం, ఫ్రాన్స్ అధ్యక్ష కార్యాలయం తెలిపాయి. మరోవైపు, ఫ్రాన్స్ నుంచి ఉక్రెయిన్ అత్యాధునిక ఆయుధ సంపత్తి సమకూర్చుకునేందుకు నిశ్చయంతో ఉందని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ కార్యాలయం వెల్లడించింది. ఇందులో భాగంగానే రఫేల్ జెట్ విమానాలను కూడా కొనుగోలు చేయాలని భావిస్తున్నట్టు స్పష్టం చేసింది.

# మావోయిస్టులు హింసా మార్గాన్ని వదిలేస్తున్నారు : రాష్ట్రపతి ముర్ము

దేశవ్యాప్తంగా మావోయిస్టులు హింసా మార్గాన్ని వదిలి ప్రధాన స్రవంతిలోకి వస్తున్నారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారకు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేస్తూ వామపక్ష తీవ్రవాదం నిర్మూలనను సాధ్యం చేస్తున్నాయని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపుర్‌లో "జన్‌జాతీయ గౌరవ్ దివస్" కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ గవర్నర్ రామెన్ డేకా, ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ సైతం పాల్గొన్నారు.

**మావోయిస్టులు కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయి: ముర్ము..** కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన ద్రౌపదీ ముర్ము, దేశవ్యాప్తంగా మావోయిస్టు కార్యకలాపాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేస్తున్న నేపథ్యంలో వామపక్ష తీవ్రవాద నిర్మూలన త్వరలోనే సాధ్యమవుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. హింస మార్గాన్ని వీడి ప్రధాన స్రవంతిలోకి వస్తున్న నక్సలైట్లు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు.

**దేశ అభివృద్ధిలో పోషిస్తున్న పాత్రను!..** అంబికాపుర్‌లోని సురగుజా జిల్లా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన జన్‌జాతీయ గౌరవ్ దివస్ వేడుకలో ఛత్తీస్‌గఢ్ గవర్నర్ రామెన్ డేకా, ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ కూడా హాజరయ్యారు. గిరిజన మహానాయకుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జరుపుకునే ఆ వేడుకలో రాష్ట్రపతి గిరిజన సమాజానికి ప్రాధాన్యం, వారు దేశ అభివృద్ధిలో పోషిస్తున్న పాత్రను వివరించారు.

**సమగ్ర వికాసానికి వారి సహకారం అత్యంత కీలకం!..** గిరిజన సమాజాలు ఇతర సామాజిక వర్గాల సరసన దశలవారీగా ముందుకు సాగాలని రాష్ట్రపతి ముర్ము ఆకాంక్షించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యే కొద్దీ వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. దేశ సమగ్ర వికాసానికి వారి సహకారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన బస్తర్ ఒలింపిక్స్‌లో లక్షా అరవై అయిదు వేల మందికి పైగా పాల్గొనడం విషయంలో తాను సంతోషకరంగా భావిస్తున్నానని ముర్ము అన్నారు.

**దేశంలోని గిరిజన బాలికలకు ఆదర్శం!..** క్రీడలు గిరిజన సమాజానికి సహజ ప్రతిభ, వారిలోని శక్తి, సామర్థ్యాలను బయటకు తీసే వేదికలని చెప్పారు. అంత కాకుండా క్రీడా రంగంలో గిరిజన యువత సత్తా చాటుతున్నారని, ఇటీవల రాష్ట్రప్రతి భవన్‌లో భారత మహిళల వరల్డ్ కప్ విజేత జట్టును కలిసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రత్యేకంగా గిరిజన యువ క్రికెటర్ కరణ్తి గౌడ్‌ను ప్రశంసించారు. ఆమె ప్రయాణం చాలా సవాళ్లతో నిండి ఉందని తెలిపారు. కానీ కష్టపడి, అంకితభావంతో జాతీయ జట్టులో కరణ్తి గౌడ్ స్థానం సంపాదించిందని తెలిపారు. ఆమె ధైర్యం, పట్టుదల దేశంలోని గిరిజన బాలికలకు ఆదర్శమని చెప్పారు.

**మహిళలు ఎదిగితేనే సమాజం ముందుకు సాగుతుంది: రాష్ట్రపతి ముర్ము..** అయితే సంప్రదాయ క్రీడలను కాపాడి, ప్రచారం చేయడం ముఖ్యమని ఆమె హితవు పలికారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల నుంచి వెలువడే ప్రతిభావ ంతుల కోసం మెరుగైన అవకాశాలు అందుబాటులోకి రావాలని ఆమె కోరు కున్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్రను ప్రస్తావించారు. మహిళలు ఎదిగితేనే సమాజం ముందుకు సాగుతుందని తెలిపారు. వారి సాధికార తతోనే అభివృద్ధిమార్గం లోపేతం అవుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# పాక్‌కు చైనా జలాంతర్గాములు, నౌకలు సరఫరా- అన్నింటిని పర్యవేక్షిస్తున్నాం : ఇండియన్ నేవీ

**- దాయాది దేశం పాక్‌కు అండగా చైనా**

**- అన్నింటిని పరిశీలిస్తున్నామన్న భారత నౌకా దళం**



పాకిస్థాన్‌కు జలాంతర్గాములు, నౌకలను చైనా అందిస్తోందని ఇండియన్ నేవీకి తెలుసని భారత నౌకాదళ వైస్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ వాత్సాయన్ తెలిపారు. సముద్ర సంసిద్ధతను నిర్ధారించడానికి, జాతీయ ప్రయోజనాలను కాపాడటానికి అన్ని పరిణామాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నా మని వెల్లడించారు. దేశ రక్షణ వ్యవస్థలను, ముఖ్యంగా జలాంతర్గామి వ్యతిరేక యుద్ధాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

**'ఆ విషయం మాకు తెలుసు- నిశితంగా పరిశీలిస్తున్నాం'**

"పాకిస్థాన్‌కు చైనా జలాంతర్గాములు, నౌకలను సరఫరా చేస్తోందని మాకు తెలుసు. మేము ప్రతిదీ నిశితంగా పర్యవేక్షిస్తున్నాం. దాయాది దేశం పాక్‌కు త్వరలో డ్రాగన్ జలాంతర్గాములను ఇస్తోంది. కానీ మేము ఆ ప్రాంతంలోని అన్ని పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తున్నాం. మేం ఏం చేయాలో చేస్తున్నాం. జలాంతర్గామి వ్యతిరేక యుద్ధానికి భారత్‌కు ఎలాంటి సామర్థ్యాలు అవసరమో కూడా మాకు తెలుసు. "అని నేవీ వైస్ చీఫ్ సంజయ్ వాత్సాయన్ వ్యాఖ్యానించారు. నవంబర్ 25-26 వరకు దేశ రాజధాని దిల్లీలోని మాంక్ షా సెంటర్‌లో భారత నేవీ స్వావలంబన్ 2025 జరగనుంది. ఈ కర్టెన్ రైజర్ ఈవెంట్ కోసం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేవీ వైస్ చీఫ్ అడ్మిరల్ సంజయ్ వాత్సాయన్ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా, పాక్ సంబంధాల గురించి వివరించారు. పాక్ నేవీకి చైనా చేస్తున్న సాయాన్ని వెల్లడించారు."చైనా తమ దేశ అమ్ములపొదిలో మూడో విమాన వాహక నౌకను చేర్చుకోబోతోంది. అయితే రాబోయే రెండేళ్లలో భారత నేవీ అమ్ములపొదిలో కూడా బహుళ విమాన వాహన నౌక విమానాలు చేరబోతున్నాయి. అవి నిర్మాణ దశలో ఉన్నాయి. రాబోయే రెండేళ్లలో డెలివరీ అవుతాయి. గత ఐదేళ్లలో భారత నేవీ సామర్థ్యాలను మెరుగుపర్చుకుంది. ఇండియన్ నేవీ ఇతర దేశాల సైనిక సామర్థ్యాలు, సాంకేతికతలను పర్యవేక్షిస్తోంది. తదనుగుణంగా అటువంటి సాంకేతికతను ఎదుర్కోవడానికి సిద్ధం అవుతుంది. అలాగే అందుకను గుణంగా నేవీ సామర్థ్యాలను మెరుగుపర్చుకుంటుది." అని సంజయ్ వాత్సాయన్ పేర్కొన్నారు.

**గతంలోనూ కీలక వ్యాఖ్యలు..** హిందూ మహా సముద్రంలో అదనపు ప్రాంతీయ శక్తుల ఉనికిని భారత నేవీ నిశితంగా పర్యవేక్షిస్తోందని ఇటీవలే (నవంబరు 1న) నేవీ వైస్ చీఫ్ అడ్మిరల్ సంజయ్ వాత్సాయన్ తెలిపారు. హిందూ మహా సముద్రంలో నిరంతర నిఘాను ఉంచామని పేర్కొన్నారు. నిరంతరం హిందూ మహాసముద్రంలో 40- 50 నౌకలు తిరుగున్నాయని వెల్లడించారు. అయితే ఎటువంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొవడానికి ఇండియన్ నేవీ సిద్ధంగా ఉందని చెప్పారు.

**దిల్లీలో నేవీ స్వావలంబన్ 2025..** భారత నేవీ స్వావలంబన్ 2025 ఎడిషన్ నవంబరు 25,26 తేదీల్లో దిల్లీలోని మాంక్ షా సెంటర్‌లో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ అగ్రనేత, కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రానున్నారు. ఈ ఎడిషన్‌లో సాంకేతికత పురోగతి, స్వదేశీ ఆయుధాల సామర్థ్యం, ఆత్మనిర్భరత వంటివి హైలైట్ కానున్నాయి. భారత నేవీ స్వావలంబన్ 2025 అనేది ఆవిష్కర్తలు, స్టార్టప్స్, పరిశ్రమలు, సాయుధ దళాలను ఒకచోట చేర్చే వేదిక. ఈసారి స్వదేశీ ఆయుధాల తయారీని పెంచడంపై చర్చ జరగనుంది. పెరుగుతున్న స్వదేశీ సామర్థ్యాల దృష్ట్యా, నావికాదళం ఇప్పటికే స్వార్మింగ్ సామర్థ్యాలతో 12 బోట్స్‌ను ఆర్డర్ చేసింది.

**పాక్ అండగా డ్రాగన్...** కాగా, గత కొన్నాళ్లుగా పాక్, చైనా మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో పాక్‌కు అంతరిక్ష రంగంలోనే కాకుండా నౌకాదళం విషయంలో కూడా డ్రాగన్ అండగా ఉంటోంది. అన్ని విషయాల్లో సాయం చేస్తోంది. ఎనిమిది హేంగోర్ క్లాసిక్ జలాంతర్గాముల కోసం చైనాతో పాకిస్థాన్ దాదాపు 5 బిలియన్ డాలర్ల విలువైన డీల్ కుదుర్చుకుంది. అందులో భాగంగా రెండో జలాంతర్గామిని హుబేయ్ ప్రావిన్స్‌లో అందజేసినట్లు చైనా మీడియా ఇటీవలే తెలిపింది. ఒక్క జలాంతర్గాములే కాదు, ఇటీవల కాలంలో నాలుగు అధునాతన నౌకా ఫ్రిగేట్లను కూడా పాకిస్థాన్‌కు డ్రాగన్ ఇచ్చింది.

# ఇకపై బోర్డర్‌లో నో మోర్ గేమ్స్..

కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లోనూ మావోయిస్టులు ఉన్నారేమోనన్న అనుమానంతో హైఅలర్ట్ ప్రకటించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఏపీవైపు మావోయిస్ట్‌లు చొరబడకుండా పటిష్ఠ నిఘా వేసినట్టు పోలీస్ అధికారులు చెబుతున్నారు.

2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయాలన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆదేశాలతో 2024 జనవరి నుంచి దండకారణ్యంలో 'ఆపరేషన్ కగార్' మొదలైంది. ఈ క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు.

2014లో 126 జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం ఉండగా.. 2024 నాటికి 38 జిల్లాలకు తగ్గిపోయింది. ఆ తర్వాత ఏడాదిన్నర వ్యవధిలోనే చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకేర్, నారాయణపూర్, సుక్మా, జారండ్‌లోని వెస్ట్‌సింగ్ భూమ్, మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలకు మాత్రమే మావోయిస్టు పార్టీ పరిమితమైంది. దీంతో ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకున్న మావోయిస్టులు.. సేఫ్‌జోన్ కోసం పట్టణాలు, నగరాల బాట పట్టారు. ఈ క్రమంలో అలెర్ట్ అయిన ఏపీ పోలీసులు.. మావోయిస్ట్‌లకు బోర్డర్‌లోనే నోఎంట్రీ బోర్డు పెడుతున్నారు.

# తెలుగులో మాట్లాడండి: కలెక్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన

వీడియో కాన్ఫరెన్స్ జరుగుతుండగా ఒక కలెక్టర్ ఆంగ్లంలో వివరాలు తెలియజేస్తుండగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగులో మాట్లాడాలని సూచించారు. మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆంగ్లంలో వివరాలు వెల్లడించే ప్రయత్నం చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలుగజేసుకుని తెలుగులో మాట్లాడాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో స్వయం సహాయక సంఘాల సభ్యులు కూడా ఉన్నారని, వారందరికీ అర్థమయ్యేలా వీలైనంత వరకు తెలుగులో మాట్లాడాలని ఆయన సూచించారు. దీంతో కలెక్టర్ గరిమ తెలుగులో వివరాలు వెల్లడించారు.

# ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్... హాజరైన మోదీ, చంద్రబాబు

జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరయ్యారు. నితీశ్ కుమార్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను, నితీశ్ కుమార్ నేతృత్వంలోని కూటమి ఏకంగా 202 సీట్లను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, జేడీయూ 85 స్థానాల్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన కొత్త మంత్రివర్గంలో బీజేపీ నుంచి 14 మందికి, జేడీయూ నుంచి 9 మందికి చోటు దక్కింది.

నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. 2000 సంవత్సరంలో తొలిసారి సీఎంగా ఏడు రోజులు మాత్రమే పనిచేసిన ఆయన, ఇప్పుడు పదోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా నితీశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. "రాజకీయాల్లో ఎంతో అనుభవం, రాష్ట్రానికి మంచి పాలన అందించిన అద్భుతమైన రికార్డు నితీశ్‌కు ఉంది" అని ఆయన కొనియాడారు.

# ఉగ్రవాదులకంటే వారే డేంజర్- అది సాధారణ అంశం కాదు: సుప్రీంలో పోలీసులు

దేశ వ్యతిరేక చర్యల్లో మేధావుల పాత్ర పెరుగుతున్నదంటే అది సాధారణ అంశం కాదు, క్షేత్రస్థాయిలో పనిచేసే ఉగ్రవాదుల కంటే వీరే ఎక్కువ ప్రమాదకరమని దిల్లీ పోలీసులు సుప్రీం కోర్టుకు స్పష్టం చేశారు. 2020లో దిల్లీలో జరిగిన అల్లర్ల కేసులో నిర్బంధంలో ఉన్న ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్ తదితర నిందితుల బెయిల్ పిటిషన్లను వ్యతిరేకిస్తూ పోలీసుల తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు బలమైన వాదనలు వినిపించారు. 2020లో పౌరసత్వ సవరణ చట్టం, జాతీయ పౌరసత్వ పట్టిక వ్యతిరేకంగా దిల్లీలో జరిగిన భారీ నిరసనలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. మూడు రోజుల పాటు కొనసాగిన అల్లర్లలో 53 మంది మృతి చెందగా, వందలాది మంది గాయపడ్డారు. ఈ అల్లర్లకు సంబంధించి ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్, గుల్ఫిషా ఫాతిమా, మీరాన్ హైదర్ తదితరులపై మునుపటి ఐపీసీ సెక్షన్లతో పాటు ఉగ్రవాద నిరోధక చట్టం %ఖ్యూ్రాూ% కింద కేసులు బుక్ చేశారు. అప్పటి నుంచి వీరు దాదాపు ఐదేళ్లుగా నిర్బంధంలో ఉన్నారు. బెయిల్ పిటిషన్లపై విచారణ సందర్భంగా, కేసు దర్యాప్తులో, విచారణలో జరిగిన ఆలస్యానికి నిందితులే ప్రధాన కారణమని ఏఎస్‌జీ రాజు ధర్మాసనానికి వివరించారు. ఈ జాప్యాన్ని ఇప్పుడు బెయిల్ కారణంగా చూపించలేరని స్పష్టం చేశారు. 'వారు సాగదీస్తే దాన్ని తమకు అనుకూలంగా మలచుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. న్యాయవ్యవస్థను తప్పుదోవ పట్టించే ప్రయత్నం ఇది అని రాజు వాదించారు. శర్జీల్ ఇమామ్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేశాడన్న ఆరోపణను బలపరచేందుకు పోలీసులు సుప్రీం కోర్టులో సంబంధిత వీడియో క్లిప్స్‌ను ప్రదర్శించారు. ఇమామ్ ఒక ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ అని, ఇటీవలి కాలంలో ఒక ట్రెండ్ మొదలైందని తెలిపారు రాజు.డాక్టర్లు, ఇంజినీర్లు తమ వృత్తి పనులు వదిలిపెట్టి దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనడం పెరిగింది. వీరి ప్రభావం ఎక్కువ, అందుకే వీరు మరింత ప్రమాదకరులని వ్యాఖ్యానించారు. నిరసనల అసలు ఉద్దేశ్యంపై కూడా దిల్లీ పోలీసులు సందేహాలు వ్యక్తం చేశారు. 'ఇవి సాధారణ ప్రజా ఆందోళనలు కావని చెప్పారు ఏఎస్‌జీ రాజు. హింసతో కూడిన సమన్విత ప్రణాళిక అని, అంతర్జాతీయ మీడియాలో ఇమేజ్ క్రియేట్ చేసుకునేందుకు అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత పర్యటనను ఉపయోగించుకున్నారని చెప్పారు. ప్రభుత్వాన్ని అస్థిరం చేయడం, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడం, దేశవ్యాప్తంగా గందరగోళాన్ని సృష్టించడమే వీరి యాజమాన్య లక్ష్యమంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ కేసు కేవలం వ్యతిరేక ఉద్యమం కాదని, మతరంగ ప్రాతిపదికన సమాజాన్ని విభజించే కుట్ర అని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కూడా వాదించారు. నిరసనల పేరుతో దాగి ఉన్న పెద్ద ప్లాన్ ఇదని తెలిపారు. హింసకు దారి తీసిన సంఘటనలు ఒక్కసారిగా జరగలేదని, నిందితుల మధ్య జరిగిన సంభాషణలు, సమావేశాలు, విభిన్న ప్రాంతాల్లో జరిగిన కార్యకలాపాలు అని ఆయన పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి ఇప్పుడేం చేస్తారో చూడాలి: ప్రాసిక్యూషన్‌కు కేటీఆర్‌ను అనుమతించడంపై బండి సంజయ్

ఫార్ములా ఈ-కారు రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ అనుమతిచ్చిన నేపథ్యంలో, ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ ఏమి చెబుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఇప్పుడు ముఖ్యమంత్రి ఏమి చేస్తారో చూడాలని అన్నారు.జేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని నిత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శిస్తుంటారని ఆయన గుర్తు చేశారు. ఇన్నాళ్లూ గవర్నర్ అనుమతి ఇవ్వవద్దనే ముఖ్యమంత్రి కోరుకున్నారని వ్యాఖ్యానించారు. అవినీతిపరుల ఆస్తులను జప్తు చేస్తామని రేవంత్ రెడ్డి గతంలో అన్నారని, ఇప్పుడు గవర్నర్ అనుమతి ఇచ్చినందున ఆ దిశగా ఏమైనా చర్యలు తీసుకుంటారా అని ఆయన ప్రశ్నించారు.మావోయిస్టుల అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. అర్బన్ నక్సలైట్లు చిన్నపిల్లలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. కార్లలో తిరుగుతూ సొంత పైరవీలు చేసుకుంటూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని అమాయక యువత అర్థం చేసుకోవాలని సూచించారు.ఢఫార్ములా ఈ-కారు రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ అనుమతిచ్చిన నేపథ్యంలో, ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ ఏమి చెబుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఇప్పుడు ముఖ్యమంత్రి ఏమి చేస్తారో చూడాలని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని నిత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శిస్తుంటారని ఆయన గుర్తు చేశారు. ఇన్నాళ్లూ గవర్నర్ అనుమతి ఇవ్వవద్దనే ముఖ్యమంత్రి కోరుకున్నారని వ్యాఖ్యానించారు.

## బ్యాంక్ అధికారుల తీరుతోనే మాచర్ల శ్రీనివాస్ మృతి

### తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 20** మండల పరిధిలోని అమ్మాపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం వెలుగులో వచ్చింది.ఎస్సై జి.ఉపేందర్ తెలిపిన వివరాల మేరకు అమ్మాపురం గ్రామానికి చెందిన మాచర్ల శ్రీనివాస్ తన భూమిని అమ్ముకోగా వచ్చిన డబ్బులలో పది లక్షల రూపాయలు తొర్రూర్ పట్టణ కేంద్రంలోని యూనియన్ బ్యాంకు డిపాజిట్ చేయగా ఏడు లక్షల రూపాయలు మాత్రమే డిపాజిట్ అయినవని బ్యాంకు అధికారులు శ్రీనివాస్ కు చెప్పడంతో అందుకు బ్యాంకు అధికారులను శ్రీనివాస్ నిలదీయగా సరైన సమాధానం రాకపోవడంతో, గత అక్టోబర్ నెలలో కొంత అమౌంట్ హనుమకొండ మరియు తొర్రూర్ బ్రాంచ్ వాళ్లు విత్ డ్రా చేశారని ఈ విషయంలో కూడా బ్యాంకు వాళ్లు రెస్పాండ్ కాలేదని బాధతో తీవ్ర మనస్థాపానికి గురై తేదీ 11 -11-2025 తన ఇంట్లో ఉరి వేసుకోని చికిత్స పొందుతూ గురువారం చనిపోయాడని తెలుపుతు మృతుడి తమ్ముడు మాచర్ల ఎల్లయ్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్ తెలిపారు.

## భారతదేశ స్వతంత్రం కోసం కోట్లాడిన ఏకైక పార్టీ

### సిపిఐ : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**తొలి అక్షరం/ మిర్యాలగూడ/ నవంబర్ 20** పెట్టుబడిదారులకు భూస్వాములకు పెత్తందారులకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నడిపింది భారత కమ్యూనిస్టు పార్టీ అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సిపిఐ వందేళ్ళ చరిత్రను ప్రజలకు చాటి చెప్పేందుకు శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను ఉద్యమాల గుమ్మం ఖమ్మంలో డిసెంబర్ 26. నిర్వహించేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు ఈ సందర్భంగా ఈనెల 15న గద్వాల్ నుండి ప్రారంభమైన బస్సు జాత గురువారం వేములపల్లి మండల కేంద్రానికి చేరుకుంది, ఈ సందర్భంగా మండల కార్యదర్శి జిల్లా యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులంతా జాతకు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం కోసం కొట్లాడిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు బిజెపి పార్టీ ఏ ఒక్కరోజు కూడా భారతదేశానికి స్వతంత్రం కావాలని పోరాటాలు చేసిన దాఖలాలు లేవని ఒక్కరోజు కూడా జైలు జీతాన్ని అనుభవించిన పార్టీ కాదని అన్నారు మతోన్మాద పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలుగా మతోన్మాద చిచ్చులు పెడుతూ ప్రభుత్వాన్ని కొనసాగిస్తుందని అన్నారు ఏ ఒక్కరోజు కూడా నిరుద్యోగంపై నిరుపేద%శీ% పై ఎన్నడూ కూడా మాట్లాడిన పార్టీ కాదని నరేంద్ర మోడీ అధికారం కోసం ఈవీఎంలు మార్చడం దొంగ ఓట్లను దండుకోవడంపై పెట్టిన దృష్టి ప్రజలపై ఏ ఒక్కరోజు కూడా పెట్టలేదని అన్నారు, నక్సలిజం పేరుతో అమాయక ప్రజలను కాల్చి చంపుతూ అధికారాన్ని కాపాడుకోవడమే ఎజెండాగా పెట్టుకుందని అన్నారు బిజెపి పార్టీ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రజల పక్షాన నిలబడి కొట్లాడడానికి భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు

## భోత్తల పాలెం లో మోడల్ స్కూల్లో భేటీ బచావో భేటీ పడావో పాల్గొన్న సీడీపీఓ



**భారత జ్యోతి/ మిర్యాలగూడ/ నవంబర్ 20** దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో దామచర్ల మండలం బొ త్తలపాలెం మోడల్ స్కూల్ నందు %ఎుజూశీ% గారి ఆదేశానుసారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో %ఎుజూశీ% చంద్రకళ మాట్లాడుతూ కిషోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతభ్రత గురించి బాల బాలికల హక్కుల గురించి బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల గురించి తెలియజేయడం జరిగింది పోక్సో చట్టం గురించి మరియు నాషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో %జణూా% మేడం చంద్రకళ సూపర్వైజర్స్ సంధ్యారాణి మాధవి పోషన్ అభియాన్ బిసి రమణి %ు+మీా% బొత్తలపాలెం ప్రిన్సిపల్ నరహరి స్టాఫ్ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు

## శబరి మలై కు ద్రోణచారీ గురు స్వామి (23) వ పడి

### సాగనంపిన డాక్టర్ మునీర్, హుస్సేన్, లక్ష్మణ్ గ్రామీణ వైద్యు లు



**తొలి అక్షరం / మిర్యాలగూడ/ నవంబర్ 20** సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మిర్యాలగూడ మండల అధ్యక్షులు బందనకంటి ద్రోణాచారి గురుస్వామి (23) పడి సంఘ సభ్యులు 41 రోజులు అయ్యప్ప (పవిత్ర) దీక్ష తీసుకొని ఇరుముడి కట్టుకొని శబరిమలై కి బయలుదేరుతుండగా గ్రామీణ వైద్యులు పూలమాలవేసి ఆ శబరి ష ని ఆశీస్సులు పొందాలని అన్నారు. అనంతరం స్వామివారికి మొక్కు లు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు జనమైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎండి మునీర్, హుస్సేన్, మచ్చ లక్ష్మణ్, వేణు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలోనే తీరుతున్న వరద కష్టాలు

### -రూ.18.39 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన

### -వరంగల్ ఎంపీ కడియం కావ్య







**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 20**

ప్రజా ప్రభుత్వ సంకల్పంతోనే గ్రామీణ ప్రజల వరద కష్టాలు తీరుతున్నాయని వరంగల్ ఎంపీ కడియం కావ్య పేర్కొన్నారు.మండలంలోని కంటాయపాలెం, చర్లపాలెం గ్రామాల్లో రూ.18.39 కోట్లతో చేపట్టనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు గురువారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి లతో కలిసి వరంగల్ ఎంపీ కడియం కావ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ.ప్రజలు, రైతులు వాగు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవారని, గత బిఆర్ఎస్ పాలనలో ప్రజలు వంతెన నిర్మాణం చేపట్టాలని నాటి పాలకులకు, అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిధులు వెచ్చించి వంతెన నిర్మాణం పూర్తి చేయడంతో దశాబ్దాల కాలం నాటి సమస్యకు మోక్షం లభిస్తుందన్నారు.ఇప్పి ఎన్నికల్లో వచ్చిన హామీ మేరకు వరంగల్ మామునూరు కు విమానాశ్రయం తీసుకువచ్చానని, కాజీపేట రైల్వే డివిజన్ కలను సాకారం చేస్తున్నానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పంతో పేద ప్రజలకు సొంతింటి కల సహకారమైందని, గత ప్రభుత్వం ఇండ్లు ఇవ్వకుండా పేదలను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రభుత్వం అందించే సన్న బియ్యం తో వండిన భోజనాన్ని కడుపారా ఆరగిస్తున్నారన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ తో కరెంటు కష్టాలు పోయాయన్నారు. మహిళలు నయా పైసా ఖర్చు లేకుండా ప్రయాణాలు సాగించి సంతోషంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే యశస్వి రెడ్డి అభ్యర్థన మేరకు 35 ఏళ్ల తర్వాత అమ్మమ్మ ఊరును చూసే అదృష్టం దక్కిందన్నారు.ప్రత్యేక ఎంపీ నిధులు కేటాయించి కంటాయపాలెం అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు తెలపాలని కోరారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, పేదల కష్టాలు తీర్చేందుకు కృషి చేస్తుందని, దానిలో భాగంగా ఆయా గ్రామాల్లో వరదలు వచ్చినప్పుడు ప్రజలు పడుతున్న ఇబ్బందిని గుర్తించి బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, వరంగల్ ఎంపీ నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ను ప్రజలు చీకొడుతున్నారని, జూబ్లీహిల్స్ లో ఆ పార్టీని ప్రజలు తరిమి కొట్టారన్నారు. ఇప్పుడు ఏ ఎన్నిక వచ్చినా గెలిచేది నిలిచేది కాంగ్రెస్ పార్టీ యేనని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో గెలిపించుకోవాలని, ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్ డిఈ శ్రీనివాస రావు,ఈఈ విద్యాసాగర్, ఏఈలు నరేష్ రెడ్డి, దయాకర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిటి నరసయ్య, ఎంఈఓ బుచ్చయ్య,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, నాయకులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, పెరటి యాకూబ్ రెడ్డి,మోకాటి వెంకన్న, యనమల శ్రీనివాస్, మందపురి కుమార్, ఎనగందుల శ్రీనివాస్, ఉపేందర్, వాసు రెడ్డి,మహబూబ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ధర్మారపు నాగయ్య,సుధాకర్, మల్లయ్య, శ్రీధర్, రాజు, అనిల్, సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ కేంద్రంలో ఈనెల 28, 29 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభల జయప్రదం చేయండి

### లేబర్ కోడ్ల ల రద్దుకై పోరాటం చేయండి

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్






**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 20** కార్మిక హక్కుల పరిరక్షణే ధ్యేయంగా సమరశీలమైన ఉద్యమాలు నిర్వహిస్తున్న సీఐటీయూ జిల్లా 4వ మహాసభలు ఈనెల 28, 29 తేదీల్లో మరిపెడలో జరుగనున్నాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు.గురువారం తొర్రూర్ సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం పల్లెల వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మరిన్ని లాభాలు పెంచేందుకు 29 కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని విమర్శించారు.లేబర్ కోడ్ ల అమలుకు దొడ్డి దారిన శ్రమ శక్తి నీతి, 2025 పేరుతో నూతన కార్మిక విధానం తెచ్చిందని విమర్శించారు. రాజ్యాంగంలోని సామాజిక న్యాయం,సమానత్వం, శ్రమకు తగిన గౌరవం లాంటి అంశాలకు విరుద్ధంగా నూతన కార్మిక విధానాన్ని ప్రకటించిందని విమర్శించారు. భవన నిర్మాణ రంగ కార్మికులకు చట్టాలు అమలు కావడం లేదని, రవాణా రంగ కార్మికులకు నిర్దిష్ట పనిగంటలు లేకుండా పోయాయని, హమాలీ, క్వారీ , స్ట్రీట్ వెండర్స్, ఇతర అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు.నూతన కార్మిక విధానం ప్రకారం నాలుగు లేబర్ కోడ్ లు అమలుచేసి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే కుట్ర దాగి ఉందని తెలిపారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఐకెపి వివోఏ, గ్రామ పంచాయితీ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, మండల కన్వీనర్ జమ్ముల శ్రీను, నాయకులు బొల్లం అశోక్, కొమ్మనబోయిన యాకయ్య, ఇసం పెల్లి యాకన్న, నాగయ్య, ఎడ్ల ధర్మయ్య మంగళపల్లి నాగరాజు, పందుల మహేష్, పెద్ద వంగర మండల కన్వీనర్ వీరన్న కుమిడి రవి, శారద రజిత భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో 140సమస్యలతో కూడిన వినతిపత్రం యాదగిరిగుట్ట ఈవోకీ అందచేత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 20:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని యాదగిరి శ్రీలక్ష్మినరసింహస్వామి దేవాలయం ఈవో కు 140 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిపిఐ ఆధ్వర్యంలో గురువారం రోజు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు,జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్,మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్,ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మండల కార్యవర్గ సభ్యులు పెరబోయిన బంగారు,గొప్పగాని రాజు,గుండు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు



# పాతగుట్ట రోడ్డు బాధితులకు మద్దతుగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

**రోడ్డు బాధితులకు న్యాయం జరిగే వరకూ పెద్ద ఎత్తున ఉద్యమం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 20:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగుట్ట రోడ్డు బాధితులకు న్యాయం జరిగే వరకూ పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బిఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణ పార్టీ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరిలు అన్నారు. పాత గుట్ట రోడ్డు బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వారికి మద్దతుగా గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని పాత గుట్ట చౌరస్తా వద్ద బిఆర్ఎస్ యాదగిరిగుట్ట పట్టణ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రోడ్డు బాధితులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం యాదగిరిగుట్ట పునర్నిర్మాణం జరిగిన సమయంలో రోడ్లు ఇండ్లు కోల్పోయిన వారికి తగిన నష్టపరిహారాన్ని అందించిన తర్వాతనే పునర్నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు.అదే తరహాలో ప్రస్తుతం పాత గుట్ట రోడ్డు బాధితులకు కూడా తగిన నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందించాలని అన్నారు.పాతగుట్ట రోడ్డు విస్తరణలో భాగంగా నష్టపరిహారంతోపాటు ఇల్లు కోల్పోయిన వారికి ఇండ్లు,ప్లాట్లు కోల్పోయిన వారికి ప్లాట్లు అందించడంతోపాటు వైటిడిఏ పరిధిలో వారికి దుకాణాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.రోడ్డు బాధితుల ఆవేదనను ఏమాత్రం పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని అధికారులు రోడ్డు బాధితుల వాదన వినకుండా ముందుకెళ్లడం సరి అయింది కాదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు పాత గుట్ట రోడ్డు బాధితుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాన్ని మరింత పెద్ద ఎత్తున కొనసాగిస్తామని అన్నారు.ఈ సందర్భంగా సుమారు రెండు గంటలకు పైగా పాతగుట్ట చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ట్రాఫిక్ జాం ఏర్పడింది.దీంతో పోలీసులు అక్కడ చేరుకొని ఆందోళనకారులను సముదాయించారు.అనంతరం వారిని రాస్తారోకో విరమింపజేశారు.ఈ రాస్తారోకోలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, నాయకులు దేవపూజ అశోక్,ఆరె శ్రీధర్ గౌడ్,పేరబోయిన సత్యనారాయణ యాదవ్,గడ్డం చంద్రం,కల్వకులను సతీష్ బట్, కొన్యాల నరసింహారెడ్డి,గంజి సూర్యనారాయణ,దండబోయిన వీరేష్ యాదవ్,ముక్కెర్ల శ్రీశైలం, గేదపాక క్రాంతి,పాండురాజు ఉప్పలయ్య,భక్త కన్నప్ప,బుడిగే సత్తయ్య,పబ్బాల సాయి, చిరంజీవి,బర్ల శివయ్య,ఎస్.కె నజీర్,కన్న రాజు,గడ్డమీది రాజాలు,బండ రామస్వామి, సర్దార్,తదితర నాయకులతోపాటు పాత గుట్ట రోడ్డు విస్తరణ బాధితులు కోకల రవీందర్,కంసాని స్వామి, దేవేందర్, కంసాని శేఖర్ ,కంసాని కాళీ ,బాలకృష్ణ ,రవి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర దయాకర్ కుటుంబానికి

# స్నేహ చికెన్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ 5,00,000 రూపాయల చేయూత

**ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన ఎర్ర దయాకర్ మరణం కుటుంబానికి తిరనిలోటు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 20:**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఎర్ర దయాకర్ ఇటీవల మహబూబ్ నగర్ జిల్లా తొర్రర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.దయాకర్ మహబూబ్ నగర్ జిల్లా తొర్రర్ లో స్నేహచికెన్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పని చేసేవారు.ఈ కంపెనీలో ఇన్సూరెన్స్ ద్వారా 5,00,000 చెక్కును ఎర్ర దయాకర్ భార్య రేణుక"కు గురువారం నాడు హైదరాబాద్ స్నేహ చికెన్ సెంటర్ కంపెనీలో కుటుంబ సభ్యులకు మాజీ ఉప సర్పంచ్ బత్తిని రవి గౌడ్,బిఆర్ యేస్ గ్రామాషాక అధ్యక్షుడు ఒక్కొండపల్లి మోగిలాల్ చేతులమీదుగా చెక్ ని అందజేశారు.ఈ సందర్భంగా ఆ కంపెనీ నిర్వాహకులు మాట్లాడుతూ ఎర్ర దయాకర్ మాకు ఎంతో వ్యక్తిగతంగా చాలా సన్నిహితంగా ఉండేవారని తాము ఒక మంచి వ్యక్తిని కోల్పోయమాని కుటుంబ సభ్యులతో కలసి గుర్తుచేశారు.తన భర్త సేవలను గుర్తించి స్నేహ చికెన్ కంపెనీ నిర్వాహకులు 5,00,000( ఐదు లక్షలు )రూపాయలు చెక్కును సకాలంలో అందజేయడం పట్ల నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.దయాకర్ మరణించిన సమయంలో తక్షణ సహాయం కింద అంత్యక్రియల కొరకై 50 వేల రూపాయలు అందజేశారని దయాకర్ భార్య రేణుక తెలిపారు.ఈ కార్యక్రమంలో సుద్దాల మాజీ ఉప సర్పంచ్ బత్తిని రవి గౌడ్,బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండపల్లి మోగిలాల్,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలలో బడి

# ఈడు పిల్లల్ని బడిలో చేర్పించినఉపాధ్యాయులు.

**నెక్కొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి,జాన్ నాయక్ , బిక్షపతి.**





**తొలిఅక్షరం/ నెక్కొండ మండలం నవంబర్ 20.** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని వట్టె వాగు పక్క ఇటుక బట్టి కేంద్రంలో ఇటుక తయారు చేసే కూలీల పిల్లలు పాఠశాలలకు వెళ్లలేక ఇటుక బట్టి వద్దనే ఉంటున్నారు . ఈ విషయాన్ని తెలుసుకున్న నెక్కొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. జాన్ నాయక్, బిక్షపతి సార్ పాఠశాల బృందం అక్కడికి వెళ్లి వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి, వారికి విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. అదేవిధంగా చదువుకున్న పిల్లలు, చదువు లేని పిల్లల మధ్య భేదం గురించి వివరించడం జరిగింది. ఇటుక బట్టీలలో పనిచేస్తున్న 10 మంది బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఇటుక బట్టి యజమాని రణధీర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో చేర్పించడం జరిగింది. పాఠశాలలో చేరిన విద్యార్థులకు ఒక జత యూనిఫామ్ పాఠ్య పుస్తకములు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నెక్కొండ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ బి. జాన్ నాయక్, ఉపాధ్యాయులు బిక్షపతి, భారతి,మాలతి,కుమార్ రెడ్డి, బద్రు, రాజేందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు షేక్ షబ్బీర్ ని పరామర్శించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.



**తొలి అక్షరం / నెక్కొండ మండలం నవంబర్ 20.** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ షబ్బీర్ వారి తల్లి అనారోగ్యంతో మరణించగా మృతదేహానికి నివాళులు అర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,మండల ఉప అధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,చల్లా పాపిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మెరబోయిన రమేష్,ఎండి ఖలీల్, రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు,మైనారిటీ కాంగ్రెస్ నాయకులు ఎండి అన్వర్,మహమ్మద్ అఫ్జల్ ,ఎండీ పాషా రామారపు రాము, ఈదునూరి ప్రభాకర్, ఎండి పాషా లైసెట్టి వినయ్ పెద్దకాసు మల్లయ్య,తదితరులు మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేసిన తాజామాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేష్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 20:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందినటువంటి కోల బందయ్య గౌడ్ కుటుంబానికి తాజామాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ సహకారంతో 5000₹ రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగుల యయాతి రాజు యాదవ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షలు నాగుల యాదగిరి యాదవ్, మక్తాల స్వామి గౌడ్,కోల ఐలయ్య,తాళ్లపెల్లి రాములు గౌడ్, ఎడమ కృష్ణారెడ్డి,అన్నెబోయిన కుమార్ ముదిరాజ్,కోల ముత్యం గౌడ్,మక్తాల శ్రీశైలం గౌడ్,ఎర్ర ఎలేందర్ రెడ్డి,యామగాని రాజయ్య గౌడ్,మక్తాల నర్సయ్య గౌడ్,కోల శ్రీను గౌడ్,నాగుల ప్రభాకర్ యాదవ్,కోల మచ్చ గిరిగౌడ్,కోల మల్లేష్ గౌడ్, ఏనిత్తుల జాహంగిర్,బిఆర్ఎస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు ఇంద్రాల సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు

# అదనపు కలెక్టర్ బాస్కర్ రావుకు వినతిపత్రం అందచేసిన బిఆర్ఎస్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 20:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న అవినీతిపై గత ప్రభుత్వంలో ప్రతి సంవత్సరం నిర్వహించు పండుగల ఖర్చులు మరియు వివిధ ప్రజల సౌకర్యాల నిమిత్తం చేసే ఖర్చులను ఉదాహరణకు 10 లక్షలతో చేసిన పనులను ఈరోజు నాలుగు ఇంతలు అనగా 40 లక్షల వరకు జనరల్ ఫండ్ నుండి ఖర్చు చేయడం జరుగుతుంది.ప్రజలు చెల్లించే టాక్స్ రూపంలో వచ్చిన జనరల్ ఫండ్ ను ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జీతాలకు మరియు ప్రజలకు అత్యవసర ఇబ్బందులకు వినియోగించవలసిన ఫండ్ ను మొత్తం కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులపై ఒత్తిడి తెచ్చి ఇష్టారాజ్యంగా వినియోగించడం జరుగుతుంది. అదేవిధంగా గతంలో మున్సిపల్ డంపింగ్ యార్డు డిఆర్సిసి సెంటర్లను మహిళ సాధికారిక మరియు మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటంలో భాగంగా మహిళా సంఘాల వారిని గుర్తించి వారి ద్వారా డిఆర్సిసి కేంద్రం నిర్వహించడం జరిగేది.కానీ ఈరోజు కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఈ సెంటర్లను నిర్వహిస్తున్నారు.అదేవిధంగా అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కింద భువనగిరి పట్టణానికి 18 కోట్ల 70 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది.వాటిని 35 వార్డుల అభివృద్ధి కోసం సమానంగా వినియోగించాలని గురువారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకి వినతి పత్రం ఇచ్చి జరిగిన అవినీతిపై విచారించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ తరఫున వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# దేవి యాదగిరి మృతదేహానికి కాంగ్రెసు పార్టీ కండువా కప్పి పూలమాల వేసి సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 20:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ 4వ వార్డులో కాటమయ్య బస్తి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవి యాదగిరి ఆకస్మాత్తుగా చనిపోవడం జరిగింది.వారి మృతదేహానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులకు మనోధర్యం చెప్పి సంతాపం తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఎజాస్,గంధ మల్ల అశోక్, ఆర్య ప్రశాంత్,నీల వెంకటస్వామి, ఎంఎస్ విజయ్ కుమార్,కాశీమల్ల అదురుశిరావు,కాసుల భాస్కర్, జూకంటి సంపత్,కల్వకుంట్ల లోకేష్,అంగిడి ఆంజనేయులు, జట్ట సిద్దులు,ఆలేటి పాండు, గడ్డమీది సాయినాథ్,మొరిగాడి రాము,తదితరులు పాల్గొన్నారు.

### రైతుల ధాన్యం లో తేమ తగ్గించే యంత్రం ప్యాడి డ్రైయర్ ఉపయోగించుకోవాలని తెలియజేసిన. నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి.



వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఉన్నత అధికారుల ఆదేశానూసారంగా వడ్లు (ధాన్యం )తేమ ఎక్కువ ఉన్న వరి ధాన్యాన్ని రైతులకు తేమ తగ్గించే యాత్రం ప్యాడి డ్రాయ్యేర్ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో నెక్కొండ మార్కెట్ కు రావడం జరిగింది. ఇది రైతు సోదరులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని, రైతు సోదరులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని, తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో మార్కెట్ సభ్యులు బొమ్మరబోయిన రమేష్, మార్కెట్ సిబ్బంది రైతు సోదరులు పాల్గొన్నారు.

## వానాకాలం అకాల వర్ష పంట నష్ట పరిహారాన్ని సాగు విస్తీర్ణాన్ని అంచనా వేసిన ఎమ్మార్వో, అధికారులు.



**తొలిఅక్షరం/ నెక్కొండ మండలం నవంబర్ 20.** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో వానాకాలం పంటల సాగు విస్తీర్ణం:26,956 ఎకరాలు నెక్కొండ మండలంలో ఎమ్మార్వో చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పంటల సాగు విస్తీర్ణం 20 25 26 వానాకాలం సంబంధించి అన్ని లైన్ డిపార్ట్మెంట్లు వ్యవసాయ శాఖ ఇరిగేషన్ మరియు హార్టికల్చర్ సమన్వయంతో మండల పరిధిలోని పంటల సాగు విస్తీర్ణం గురించి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ఈ సీజన్లో అత్యధికంగా మండలంలో పత్తి మరియు వరి మొక్కజొన్న, తదితర పంటలను అధికంగా సాగులోకి రావడం జరిగింది. అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎం పి ఎస్ ఓ కన్వీనర్ హనుమంతు నాయక్, ఎం,ఏ, ఓ నాగరాజు,ఇరిగేషన్ ఏఈ చందన,ఏ ఇ యస్ ఓ రాజేష్, రఘు పాల్గొన్నారు.

## బీసీల కు 42% శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.

### -బీసీ నాయకులు,న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్ డిమాండ్.



**తొలిఅక్షరం / నెక్కొండ మండలం నవంబర్ 20.** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను మోసం చేయవద్దు మీరు ఇచ్చిన 42% రిజర్వేషన్లు బీసీలు రాజకీయంగా , ఆర్థికంగా ఉపాధిపరంగా ముందుకు వెళ్తారని ఇంత ఆశతో ఉన్నారని వారి యొక్క ఆశను మమ్ము చేయవద్దని కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా బీసీ రిజర్వేషన్ చేసినారు. చట్టబద్ధతలేని జీవో నెంబర్ 9 ఇచ్చి కోర్టులో వీగిపోయే విధంగా వారు చేసినారు సుప్రీంకోర్టులో రిజర్వేషన్లపై 50% మించరాదు అనే నిబంధన ఉన్నదని తెలిసి కూడా జీవో నెంబర్ 9 ఇచ్చి ఠాగూర్ సినిమాలో సన్నివేశములు చందాగా, క్యాబినెట్ సమావేశాలు అసెంబ్లీ సెషన్లు నిర్వహించి, ప్రజలను మోసం చేశారని బీసీలకు న్యాయం చేయలేదని, బీసీలు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని మరియు బీ సీ జే ఏ సీ నాయకులను ఢిల్లీలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దగ్గరికి తీసుకెళ్లి ఇక్కడి బీసీ ప్రజల వేదనను వారియొక్క వెనుక బాటు తన్నన్ని మోడీకి వివరించి పార్లమెంట్ సెషన్ లో షెడ్యూల్ 9 లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలని, ఆ తర్వాతనే స్థానిక ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నం అని వివరించారు.

## జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మత్స్యకారుల దినోత్సవం జరుపుకోవాలి



**తొలి అక్షరం (నవంబర్21) జయశంకర్ భూపాలపల్లి:** జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నవంబర్ 21 శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని గ్రామ గ్రామాన ఘనంగా, పార్టీలకతీతంగా, అన్ని సంఘాలు ఐకమత్యంతో జరుపుకోవాలని సూచించారు.ప్రతి గ్రామంలో జెండా ఎగురవేసి ముదిరాజుల ఐక్యతను చాటుకోవాలని, అనంతరం ప్రతి మండల మరియు జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందజేసి ఈ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.ముదిరాజ్ యువత,నాయకులు, మండల,జిల్లా స్థాయి కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాల్లో తప్పక పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆకుల సుభాష్ ముదిరాజ్ కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన. టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.

**తొలి అక్షరం/ నెక్కొండ మండలం నవంబర్ 20.** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పల్ రావుపేట గ్రామంలో మ్యాక్స్ రైతు సొసైటీ వారి ఆధ్వర్యంలో కొనుగోలు సెంటర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,ప్రారంభించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ రైతుల సౌకర్యార్థం మండల పరస్పర సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్క రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోవద్దని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్, , జిల్లా కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు గుంటుపల్లి ప్రభాకర్ రావు అప్పలరావు పేట మాజీ ఉపసర్పంచ్ ఉడుగుల అశోక్ బీరం రమేష్ బోళ్ల కుమార్ బోల రమేష్ ఆర్ఎఫ్ శీను బుద్దేటి శైలేందర్ మాలి ద్రు యాకయ్య వడ్డే వెంకటేశ్వర్లు తదితరులురైతులు పాల్గొన్నారు.



# ఎన్నికలు ప్రశాంతంగా జరపడం ప్రభుత్వం, అధికారుల బాధ్యత: రాణి కుముదిని

## స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న భూపాలపల్లి...

**తొలి అక్షరం (నవంబర్21)భూపాలపల్లి:** హైదరాబాద్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా, భూపాలపల్లి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ శ్రీమతి రాణి కుముదిని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితాలో అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, రిజర్వేషన్ల కేటాయింపు, శాంతిభద్రతల వ్యవస్థపై కీలక సూచనలు జారీ అయ్యాయి.కమిషనర్ మాట్లాడుతూ,గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అత్యంత శ్రద్ధతో నిర్వహించాలని సూచించారు.ఎన్నికలను మూడు విడతలలో నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా



కలెక్టర్లు,ఎస్పీలకు ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని సూచించారు. అలాగే ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించే ఏర్పాట్లు కొనసాగుతున్నట్లు తెలిపారు. 2011 జనాభా గణాంకాలు మరియు 2024 SEEEPC సర్వే ఆధారంగా షెడ్యూల్డ్ కులాలు, తెగలు మరియు వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల కేటాయింపు జరుగుతుందని కమిషనర్ వివరించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా, భూపాలపల్లి



జిల్లా మండలాల వారీగా మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ సిద్ధం చేయాలని పంచాయతీ అధికారులకు ఆదేశించారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రతల బలోపేతం, సిబ్బంది కేటాయింపు, పోలింగ్ కేంద్రాల నిర్వహణ వంటి అంశాలపై ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించాలని ఆయన జిల్లాస్థాయి అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ కరే,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,డిపిఓ శ్రీలత,డిఆర్డిఓ బాలకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్న ఉపాధ్యాయులు

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు శాపంగా మారిన ఉపాధ్యాయులు

**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 20:** రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి రాష్ట్రవ్యాప్తంగా మంచి ఉత్తీర్ణత సాధించాలి అని లక్ష్యంతో ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల 15 నిమిషాల నుంచి ఐదు గంటల 15 నిమిషాల వరకుఉత్తీర్ణత తక్కువగా ఉన్న జిల్లాలలో కార్యక్రమం ఏర్పాటు చేసింది అందులో భాగంగా యాదాద్రి జిల్లా విద్యాశాఖ అధికారి కూడా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు ప్రతిరోజు ఒక సబ్జెక్టుతో విద్యార్థులకు స్టడీ అవర్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం నాలుగు గంటల 15 నిమిషాల నుంచి 5:15 నిమిషాల వరకు కానీ రామన్నపేట మండలంలోని కొన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగు గంటల 20 నిమిషాల



తర్వాత విద్యార్థులను ఇంటికి పంపించడం జరుగుతుంది మమ్మల్ని ఎవరు అడుగుతారులే అని ఉపాధ్యాయుల తీరు ఉండడం చాలా గొప్ప విషయం మండలంలో కొన్ని పాఠశాలల్లో ప్రభుత్వం నిబంధన ప్రకారం స్టడీ అవర్స్ కండక్ట్ చేస్తుంటే కొన్ని పాఠశాలలు మాత్రం యథా రాజా తథా ప్రజా అన్నట్లుగా ఉంది పర్యావేక్షించే కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నాకెందుకులే అన్నట్లు ఉన్నారు వీరందరినీ పర్యవేక్షించే ఎంఈఓ మాత్రం తమ పాఠశాలలో రెండు పూటలా విద్యార్థులకు స్టడీ అవర్ నిర్వహిస్తూ ఇతర పాఠశాలల్లో నాకెందుకులే అన్నట్లుగా వారి తీరు ఉంది ఇట్టి అంశాన్ని స్వయాన పేరెంట్స్ స్టడీ అవర్ కండక్ట్ చేయని పాఠశాలలకు వెళ్లి చూడగా



దుబ్బాక గ్రామం లో జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు ఇంటికి వెళ్లడంఉపాధ్యాయుడు నాలుగున్నరకే తాళం వేసి ఉండడం దేనికి సంకేతం ఇస్తుంది.మండల వ్యాప్తంగా కొంతమంది మాత్రమే గెజిటెడ్ హెచ్ఎం లు పాఠాలు చెప్తుంటే మరి కొంత మంది మాత్రం లక్షల జీతాలు తీసుకుంటూ ఖాళీగా కూర్చుంటున్నారు దేనికి సంకేతం ఇస్తుంది

నేటికైనా జిల్లా అధికారులు మండలంలో ఉన్న అన్ని పాఠశాలలను పర్యవేక్షించి ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల 15 నిమిషాలకు తప్పకుండా విద్యార్థులతో కూడి ఉన్న ఫోటో జిల్లా అధికారికి సెండ్ చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు

# శోభనాద్రిపురం సిపిఎం నాయకురాలు కమలమ్మ మృతికి సంతాపం

## పార్థివ దేహాన్ని విద్యార్థుల పరిశోధనా నిమిత్తం హాస్పిటల్ కి అందించిన కుటుంబ సభ్యులు

**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 20:** శోభనాద్రి పురం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు సిపిఎం నాయకుడు, గ్రామ మొదటి సర్పంచి కొండకింది శ్రీనివాసరెడ్డి సతీమణి కొండకింది కమలమ్మ (90) హైదరాబాదు నివాసంలో మరణించగా వారికి సిపిఎం శోభనాద్రిపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పించడం జరిగింది. సిపిఎం మండల కమిటీ సభ్యుడు ఎం.డి రషీద్, శాఖ కార్యదర్శి గోగు లింగస్వామి మాట్లాడుతూ నాటి నిజాం నిరంకుశ అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి 1940 సంవత్సరంలోనే కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకొని అనేక పోరాటాలకు సారథ్యం వహించి శోభనాద్రిపురం గ్రామానికి మొదటిగా సర్పంచ్ బాధ్యతలు నిర్వహించిన కొండకింది శ్రీనివాసరెడ్డికి చేదోడు



వాదోడుగా ఉంటూ తాను చేసే పోరాటాల్లో భాగస్వామ్యం అయిన కొండకింది కమలమ్మ త్యాగం మరువలేనిది అన్నారు. కడదాకా కమ్యూనిస్టుగా బ్రతికిన నిజాయితీగల నాయకురాలని అన్నారు.వారి వారసులను కూడా వామపక్ష భావజాలం వైపు ఉండేలా చేశారన్నారు. కమలమ్మ పార్థివ దేహాన్ని కణనం చేయకుండా బాచుపల్లి మెడికల్ కళాశాలకు విద్యార్థుల పరిశోధనా నిమిత్తం వారి కుటుంబ సభ్యులు అప్పజెప్పడం సిపిఎం గ్రామ సీనియర్ నాయకులు ఎండీ లతీఫ్, కొమ్ము అంజయ్య, నర్సింహా,ఎర్ర అంజయ్య,మారయ్య, ఇర్వి రవికుమార్, బీంపాక ప్రశాంత్, బోడిగే వెంకటేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## శోభనాద్రిపురం సిపిఎం నాయకురాలు

## కమలమ్మ మృతికి సంతాపం

**పార్థివ దేహాన్ని విద్యార్థుల పరిశోధనా నిమిత్తం హాస్పిటల్ కి అందించిన కుటుంబ సభ్యులు**



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 20:** శోభనాద్రి పురం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు సిపిఎం నాయకుడు, గ్రామ మొదటి సర్పంచి కొండకింది శ్రీనివాసరెడ్డి సతీమణి కొండకింది కమలమ్మ (90) హైదరాబాదు నివాసంలో మరణించగా వారికి సిపిఎం శోభనాద్రిపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని కప్పి నివాళులర్పించడం జరిగింది. సిపిఎం మండల కమిటీ సభ్యుడు ఎం.డి రషీద్, శాఖ కార్యదర్శి గోగు లింగస్వామి మాట్లాడుతూ నాటి నిజం నిరంకుశ అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి 1940 సంవత్సరంలోనే కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకొని అనేక పోరాటాలకు సారధ్యం వహించి శోభనాద్రిపురం గ్రామానికి మొదటిగా సర్పంచ్ బాధ్యతలు నిర్వహించిన కొండకింది శ్రీనివాసరెడ్డికి చేదోడు వాదోడుగా ఉంటూ తాను చేసే పోరాటాల్లో భాగస్వామ్యం అయిన కొండకింది కమలమ్మ త్యాగం మరువలేనిది అన్నారు. కడదాకా కమ్యూనిస్టుగా బ్రతికిన నిజాయితీగల నాయకురాలని అన్నారు.వారి వారసులను కూడా వామపక్ష భావజాలం వైపు ఉండేలా చేశారన్నారు. కమలమ్మ పార్థివ దేహాన్ని కణనం చేయకుండా బాచుపల్లి మెడికల్ కళాశాలకు విద్యార్థుల పరిశోధనా నిమిత్తం వారి కుటుంబ సభ్యులు అప్పజెప్పడం సిపిఎం గ్రామ సీనియర్ నాయకులు ఎండీ లతీఫ్, కొమ్ము అంజయ్య, నర్సింహా,ఎర్ర అంజయ్య,మారయ్య, ఇర్వి రవికుమార్, బీంపాక ప్రశాంత్, బోడిగే వెంకటేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును డీకొట్టిన కారు తృటిలో తప్పిన పెనుప్రమాదం





**తొలి అక్షరం (నవంబర్21)ఘనపురం:** గణపురం మండలం మోరంచపల్లి బ్రిడ్జ్ వద్ద ఆర్టీసీ బస్సును కారు ఢీ కొట్టిన ఘటన వివరాల్లోకి వెళితే భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హనుమకొండకు వెళ్తుండగా,మొరంచ బ్రిడ్జ్ వద్ద వేగంగా వచ్చిన కారు బస్సు వెనుక భాగంలో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ముందు భాగం పూర్తిగా నుజ్జు నుజ్జుగా అయిందనీ స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, హనుమకొండ నుండి కారులో కాళేశ్వరం వెళ్తున్న దారిలో ఈ ఘటన జరిగింది.తృటిలో పెద్ద ప్రమాదం తప్పినట్లు స్థానికులు చర్చించుకున్నట్లు సమాచారం.

## అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని ధర్నా



**తొలి అక్షరం (నవంబర్21)** జయశంకర్ భూపాలపల్లి: జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పేద వర్గాల హక్కుల కోసం నిరసన కార్యక్రమం నిర్వహించారు.భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు పేద ప్రజలను మోసం చేస్తూ,వారి ఆశలను వాడుకుని ఓట్ల కోసం మాత్రమే ఉపయోగిస్తున్నాయని.ప్రజల కలలు నెరవేరకుండా వేరే గ్రూపులకు మాత్రమే ఇళ్లను కేటాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్, ఎమ్మెల్యే వీరిని పిలిచి అర్హుల పరిస్థితిని అర్థం చేసుకొని,వీరి కోసం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కచ్చితంగా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.తద్వారా,ఇల్లు పొందే అర్హుల అందరికి న్యాయం జరగాలి అని స్పష్టంగా తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమంలో టిఆర్పి జిల్లా నాయకులు సామల శ్రీలత,చంద్రశేఖర్, రోడ్డ శ్రీనివాస్,శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.అర్హులైన వారికి ఇళ్లు తక్షణమే ఇవ్వకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని రవి పటేల్ హెచ్చరించారు

# మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి వచ్చే బడ్జెట్లో 5000 కోట్ల రూ-/ కేటాయించాలి...

**ప్రతి మత్స్య సొసైటీకి రూ/-10 లక్షల ఆర్థిక సాయం చేయాలి...**



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 20:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే 2025 - 26సం. బడ్జెట్లో మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి 5000 కోట్లు ప్రణాళిక బడ్జెట్లో కేటాయించి, ఖర్చు చేయాలని, ప్రతి మత్స్య సొసైటీ కి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ఈరోజు జిల్లా మత్స్య కార్మిక సంఘం జిల్లా విస్తృత సమావేశం రామన్న పేట్ లోని ప్రజా సంఘాల కార్యాలయం లో జోగు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా ముఖ్య అతిథి గా హాజరై అయన మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో నేటికీ మత్స్య వృత్తిపై ఆధారపడి సుమారు పది లక్షల మత్స్యకార కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి, రాష్ట్రంలో సుమారు 5500 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 4 లక్షల 90 వేల మంది మత్స్య సహకార సంఘాల సభ్యులుగా ఉన్నారు.తెలంగాణలో భూముల రేట్లు విపరీతంగా పెరిగిపోవడం వలన రాష్ట్రవ్యాప్తంగా భూ దందాలు రియల్ ఎస్టేట్ మాఫియా పెద్ద ఎత్తున చెరువులు కుంటలు జల వనరులు నదీ పరివాహక ప్రాంతాల భూములను కబ్జాలు చేస్తున్నారు, మరోవైపు పారిశ్రామిక అభివృద్ధి పేరుతో పట్టణాల నుండి వస్తున్న రసాయనిక డ్రైనేజీ నీరు మొత్తం చెరువులు కుంటల్లో కలువడం వల్ల మత్స్య సంపద మొత్తం అంతరించిపోతుంది, తద్వారా అనేక రకాల జలచరాలు మత్స్య సంపద అంతరించిపోతుంది,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జలవనరులు చెరువులు కుంటలు నదీ పరివాహక ప్రాంతాల భూములను సాటిలైట్ ద్వారా సర్వే చేయించి పూడికలు తీయించి ఫెన్సింగ్ వేయాలి, జలవనరులను కబ్జాలు కాలుష్యం నుండి కాపాడి మత్స్య వృత్తిని కాపాడాలని టీఎం కెఎం కేవీఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందని మాట్లాడారు.

ఈనెల 25 26 27 తేదీల్లో కరీంనగర్ జిల్లాలో సంఘం రాష్ట్ర నాలుగో మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని మొదటి రోజు వేలాది మంది మత్స్యకాలతో జరుగుతున్న బహిరంగ సభకు మత్స్యకారుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు...

సంఘం నూతన జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన గోరింకల నరసింహ మాట్లాడుతూ జ గత ప్రభుత్వంలో చేప / రొయ్య పిల్లల పంపిణీలో భారీ అవినీతి జరిగింది, మత్స్యకార సొసైటీ అకౌంట్లో నగదు జమ చేయాలని మత్స్య కార సంఘాలు ఎన్ని వినతిపత్రాలు ఎన్ని ఆందోళన చేసినా కమిషన్లకు లంచాలకు అలవాటు పడ్డ, ఆశపడ్డ పాలకులు టెండర్ల ద్వారా దళారీల ద్వారా చేప పిల్లల పంపిణీ చేశారు, గత పది సంవత్సరాలుగా ఉచిత చేప పిల్లల పంపిణీ పై న్యాయ విచారణ జరిపించి బాధితులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుంది,అదే విదంగా ఈ సంవత్సరం ఇచ్చే ఉచిత చేప రొయ్య పిల్లలు మత్స్యకారులకు నాణ్యమైన సైజులో క్వాంటిటీ ఉండే విదంగా పారధర్శికంగా పంపిన చేయాలని కోరుతున్నాము.

గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2018 సం. ఎన్నికలకు ముందు ఎం సి బి సి నుండి తెచ్చిన 1000 కోట్ల రూపాయల రుణాలను

ఈ ఐదు సంవత్సరాలు కాలం గడిపి భారీ ఎత్తున అవినీతితో సంక్షేమ పథకాలు అమలు చేశారు.కేంద్ర ప్రభుత్వం ఎన్సీడీసీ రుణాలు నిలిపివేసింది రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ద్వారా ఎన్ సి డి సి రుణాలు మత్స్య సహకార సంఘాలకు నేరుగా ఆర్థిక సాయం అందించాలి, సంక్షేమ పథకాలను పారదర్శకత్వంతో అవినీతి లేకుండా అమలు చేయాలి,నేటికీ వందలాది మంది వృత్తి ప్రమాదంలో చనిపోయి రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానం ఎక్స్‌గ్రేషియో ఇన్సూరెన్స్ అందక దిక్కుతోచని పరిస్థితుల్లో ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నాయి. పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్ / ఎక్స్ గ్రేషియో బాధితులకు ప్రత్యేక ప్యాకేజీ ద్వార వెంటనే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలి.33 జిల్లాలకు జిల్లా మత్స్య సహకార సంఘాల సమాఖ్య ఎన్నికలు జరపాలి, రాష్ట్ర, జిల్లా ఫెడరేషన్ల కు నామినేటెడ్ పోస్ట్ ద్వారా చైర్మన్ లను ఎన్నిక చేసి తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్యలను నిర్వీర్యం చేస్తున్నారు. వెంటనే అన్ని జిల్లాలకు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఎన్నికలు జరిపి. తెలంగాణ రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరపాలని, లేదంటే ఇపుడు ఉన్న జిల్లా చీఫ్ ప్రమోటర్లను కొనసాగించాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ కోరుతుంది.

ఈ క్రింది సమస్యలు పరిష్కరించి తెలంగాణలో మత్స్యకారుల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లా కమిటీ లిజిల్లా కన్వీనర్ గా కందుల హన్మంతు, కో కన్వీనర్లగా జోగు శ్రీనివాస్,పోతారాబోయన సత్యనారాయణ పబ్బు యాదయ్య, ఎన్నికైయ్యారు కమిటీ సభ్యులుగా బొల్లు భాషయ్య ఎరువ వెంకటేష్, బుట్టి వెంకటేష్, ఉడుత విష్ణు, తదితరులతో ఎన్నుకోవడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అడిషనల్ కలెక్టర్ నిఘా

**తొలి అక్షరం (నవంబర్21) భూపాలపల్లి:**

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ గురువారం మొగుళ్లపల్లి మరియు అనంగులతండా పీపీసీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీపీసీ ఇన్‌చార్జ్‌లు నాణ్యమైన,17% తేమశాతం కలిగిన ధాన్యం తప్పనిసరిగా కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. రైతులు కేంద్రానికి వచ్చే ప్రతిసారీ వరి కుప్పల తేమశాతం ఖచ్చితంగా పరిశీలించి,17% కి చేరిన వెంటనే గన్నిబస్తాలు కేటాయించి,ఆలస్యం లేకుండా తూకం వేసి కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశించారు.జాప్యం, నిర్లక్ష్యం ఏ రూపంలోనూ సహించమని హెచ్చరించారు.ప్రతి ఒక్క కొనుగోలు కేంద్రంలో నోటీస్ బోర్డు ఏర్పాటు చేసి, అందులో రోజువారీగా ఈ వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు:

కేంద్రానికి వచ్చిన రైతుల సంఖ్య, సేకరించిన అంచనా ధాన్యం పరిమాణం, 17% తేమశాతం వచ్చిన రైతుల సంఖ్య, ఇప్పటివరకు కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం, రైస్ మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు మరియు అదనంగా రైతుల వివరాలను క్రమపద్ధతిగా రిజిస్టర్‌లలో నమోదు చేయాలని,ముఖ్యంగా ఈ వివరాలు తప్పకుండా నమోదు చేయాలని పేర్కొన్నారు- రైతు కేంద్రానికి వచ్చిన తేదీ,

ఆ రోజు తేమశాతం వివరాలు, 17%తేమశాతం వచ్చిన తేదీ, రైతుకు కేటాయించిన గన్నిబస్తాల సంఖ్య,రైతు బ్యాంక్ ఖాతా వివరాలు,మిల్లులకు తరలించిన తేదీ



మరియు రవాణా వివరాలు ,ధాన్యం కొనుగోలు సీరియల్ నంబర్ల ఆధారంగా పారదర్శకంగా సాగాలని తెలియచేశారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు ఆలస్యం లేకుండా తరలించాలని ఆయన సూచించారు.తనిఖీల అనంతరం,పొలాల్లో జరుగుతున్న కోత ప్రక్రియను పరిశీలించిన ఆయన,కోత సమయంలో యంత్రాల వినియోగం, రైతుల భద్రతా చర్యలు, అలాగే హార్వెస్టింగ్ నియమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. మండల,జిల్లా స్థాయి సమావేశాల్లో నిర్ణయించిన మార్గదర్శకాలు,ఆదేశాలను హార్వెస్టర్ యజమానులు, నిర్వహణకులెవరైనా తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి లోపాలు ఉన్నా వాటిని తక్షణమే సరిచేయాలని,అధికారులు రోజువారీగా కేంద్రాలను సందర్శించి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా సాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, తహసీల్దార్లు ఇమామ్ బాషా,సునీత,సివిల్ సప్లైస్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజశేఖర్ కుటుంబానికి అండగా ఉంటాం. ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 20**

ఫరూక్‌నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ఎర్ర రాజశేఖర్ దారుణ హత్యపై ఎస్సీ ఎస్టీ కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గురువారం బాధిత కుటుంబాన్ని కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య స్వయంగా పరామర్శించి, కుటుంబసభ్యులను ఓదార్చారు. కమిషన్ సభ్యులతో కలిసి వచ్చిన ఆయన, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ...రాజశేఖర్ హత్య సభ్య సమాజం తలదించుకునే ఘటన. ఇలాంటి దుర్మార్గాలకు సమాజంలో చోటు ఉండకూడదు. మేధావులు, మానవతావాదులు అంతా దీనిని ఖండించాలి" అని అన్నారు.నిందితులకు కఠిన శిక్షలు విధించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, ఇందుకు ఎస్సీ ఎస్టీ కమిషన్ అవసరమైన సహకారం అందిస్తుందని వెంకటయ్య స్పష్టం చేశారు.ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు జీవితఖైదు పడేలా చేస్తామన్నారు.ఆయన భరోసానిచ్చారు.కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. రాజశేఖర్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా పూర్తిగా స్థిరపడేలా చర్యలు తీసుకుంటామని హామీ.





ప్రభుత్వ ఉద్యోగం,ఇందిరమ్మ ఇల్లు లేదా డబుల్ బెడ్‌రూం ఇల్లు,అవసరమైతే 5 ఎకరాల భూమి కేటాయింపుపై ముఖ్యమంత్రితో మాట్లాడతానని ఆయన తెలిపారు.బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.4,12,500/- చెక్కును ఛైర్మన్ వెంకటయ్య స్వయంగా అందజేశారు.అధికారుల బృందం సందర్శనలో ఛైర్మన్ వెంట కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీసీపీ పూర్ణచంద్ర, షాద్‌నగర్ ఆర్డీవో సరిత, ఫరూక్‌నగర్ తహసిల్దార్ నాగయ్య, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రామారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## బ్రహ్మణకొత్తపల్లిలో నవతెలంగాణ జర్నలిస్టు కుటుంబానికి బీఆర్ఎస్ నేతల పరామర్శ

**లచ్చమ్మ పార్థివదేహానికి నేతల నివాళులు**

**డా. చిర్ర యాకాంతం గౌడ్ ఆధ్వర్యంలో బృందం పరామర్శ**

**గ్రామ నేతలు - ప్రజాప్రతినిధులు ఒక్కచోట చేరిన సంతాప వేళ**




**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 19**నెల్లికుదురు మండల కేంద్రంలోని బ్రహ్మణకొత్తపల్లి గ్రామంలో నవతెలంగాణ సీనియర్ జర్నలిస్టు పెరుమాండ్ల చంద్రమౌళి అమ్మ కీ శే లచ్చమ్మ మృతితో గ్రామమంతా విషాదంలో మునిగిపోయింది ఈ నేపథ్యంలో మానుకోట డివిజన్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు డా చిర్ర యాకాంతం గౌడ్ ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు బొల్లు మురళి ప్రధాన కార్యదర్శి షేక్ అజీమ్ ఉపాధ్యక్షులు పిడుగు యాకన్న కారం ప్రశాంత్ ప్యాక్స్ మాజీ డైరెక్టర్ జెల్ల సోమయ్య ఉమేష్ యాకన్న మల్లికార్జున మధు తదితర గ్రామస్థులు పాల్గొని బాధిత కుటుంబానికి భరోసానిచ్చారు గ్రామంలో అందరూ ఒక్కటిగా నిలిచిన ఈ సంతాప సమయంలో మృతురాలి సేవలను స్మరించుకుంటూ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు

## నేడు షాద్ నగర్ నియోజకవర్గం లో జాగృతి అధ్యక్షురాలు కవిత పర్యటన

**నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించనున్న కవిత**

**షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించనున్న కవిత**

**అలాగే నాగర్ కర్నూల్ బాలికల వసతి గృహంలో జరుగుతున్న అవకతవకలపై ఆరా**

**తొమ్మిది రేకుల రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులతో సమావేశం**

**చివరగా కొత్తూరు జెపి దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు**



**తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 20** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'జాగృతి జనం బాట' పేరుతో తెలంగాణ వ్యాప్తంగా 2025 అక్టోబర్ 25 నుండి 2026 ఫిబ్రవరి 13 వరకు దాదాపు నాలుగు నెలల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. ఈ యాత్రలో 'సామాజిక తెలంగాణ' సాధనే లక్ష్యంగా 33 జిల్లాలలో పర్యటన తన యాత్రకు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుంది. ఈ పర్యటనలో భాగంగా మేధావులు, విద్యావంతులు, వివిధ వర్గాల ప్రజలతో సమావేశమై రాష్ట్ర భవిష్యత్తు, తన రాజకీయ కార్యాచరణపై నిర్ణయం తీసుకొని ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం
ఈ పర్యటనలో భాగంగా గురువారం కల్వకుంట్ల కవిత జాగృతి జనం బాట కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి మొదలై చేవెళ్ల నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో కొనసాగుతూ షాద్ నగర్ నియోజకవర్గం లోని పలు గ్రామాలతో పాటు పట్టణంలో పర్యటన కొనసాగుతుందని అన్నారు తెలంగాణ జాగృతి షాద్ నగర్ ఇన్చార్జ్ సీమల రమేష్ కురుమ ఈ రోజు జాగృతి అధ్యక్షురాలు కవిత పర్యటనను పురస్కరించుకొని రమేష్ కురుమ మాట్లాడుతూ ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామ చౌరస్తా లో జాగృతి కార్యకర్తలు జాగృతి అధ్యక్షురాలు కవితకు పెద్ద ఎత్తున స్వాగతం పలకనున్నారని అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా మధ్యాహ్నం 1:30 ని లకు షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి రోగులను పరామర్శించనున్నారు అలాగే ఆస్పత్రిలో అందుతున్న సేవల గురించి తెలుసుకోనున్నారు. మధ్యాహ్నం 2:30 ని లకు షాద్ నగర్ లో ని నాగర్ కర్నూల్ ప్రభుత్వ బాలికల వసతి గృహం సందర్శించనున్నారు. వసతి గృహం లో జరుగుతున్న అవకతవకలను బాలికలతో నేరుగా మాట్లాడతారని అక్కడి నుండి సాయంత్రం 4:00 లకు ఉన్నారని సాయంత్రం 4:00 తొమ్మిది రేకుల గ్రామంలో రీజనల్ రింగ్ రోడ్డు లో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకోనున్నారని అన్నారు. అలాగే సాయంత్రం5:30 గంటలకు జేపి దర్గా ను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారని తెలిపారు. అక్కడి నుండి నేరుగా 7:00 గంటలకు మహేశ్వరం నియోజకవర్గ కేంద్రములో రాజరాజేశ్వరి ఆలయం సందర్శనతో ఈరోజు పర్యటన ముగియనుందని తెలిపారు.

## కార్తీక మాస సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమాలు

**పూజా కార్యక్రమంలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 20**కార్తీక మాసం హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన నెలగా భావిస్తారని,ఈ నెలలో హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు,హెూమాలు, వ్రతాలు నిర్వహించడం మన ఆనవాయతీ అని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్నగర్ పట్టణంలోని ఫరూక్నగర్ హనుమాన్ ఆలయంలో కార్తీక మాస సందర్భంగా ప్రత్యేక పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమాలలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత పుణ్యప్రదమైన, పవిత్రమైన, దైవానుగ్రహములు అధికంగా లభించే నెలగా పరిగణించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కానుగు అనంతయ్య, నందకిషోర్,చిన్న యాదగిరి,బీఆర్ఎస్ నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్,వీర చారి, భూషమ్ శ్రీను,చెట్ల శివ, సత్తయ్య,జుట్టు బాలరాజు,నర్సింలు, జంగం మల్లేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నగూడెంలో రాత్రి అంధకారాన్ని చీల్చిన దారుణం వృద్ధ మహిళపై హత్య గ్రామాన్ని వణికించిన అఘాయిత్యం

**ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై దుండగుల కిరాతక దాడి**

**అత్యాచారం చేసి హత్య చేశారంటూ గ్రామ మహిళల మండిపాటు**

**రాత్రంతా నిద్రలేని రామన్నగూడెం రక్షణ కోల్పోయామంటూ ఆవేదన**

**దోషులను పట్టుకొని వెంటనే శిక్షించాలంటూ ఉగ్ర నిరసనలు**

**కేసు కీలక మలుపులు నిందితుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు**





తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 19 మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రామన్నగూడెంలో మంగళవారం రాత్రి చోటుచేసుకున్న పాశవిక హత్య గ్రామ వాతావరణాన్ని ఒక్కసారిగా భారంగా మార్చేసింది ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై దుండగులు అమానుషంగా దాడి చేసి చేసిన అఘాయిత్యం గ్రామంలోని ప్రతి ఇంటిని భయంతో వణికించింది ప్రత్యేకంగా వృద్ధ మహిళలు రాత్రంతా కళ్లు మూయకుండా భయంలో ఆవేదనలో గడిపారు తమకు రక్షణ లేదంటూ బుధవారం ఉదయం పెద్దఎత్తున ఆందోళనకు దిగారుకురవి మండలం తిర్లాపురం గ్రామానికి చెందిన పద్మ కొంతకాలంగా తన కూతురు సరిత వద్ద రామన్నగూడెం లో నివాసం ఉంటూ ఉండగా మంగళవారం రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో కొంతమంది దుండగులు ఆమెపై సభ్య సమాజం తలదించుకునేలా అత్యంత క్రూరంగా అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసినట్లు గ్రామ మహిళలు ఆరోపించారు ఈ వార్త గ్రామమంతా ప్రళయంలా వ్యాపించి మహిళల్లో విషాదం భయాందోళన చెలరేగింది గ్రామంలోని మహిళా సంఘాలు పెద్దఎత్తున చేరి దోషులను తక్షణమే పట్టుకొని కఠిన శిక్షలు విధించాలని ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశాయి వృద్ధ మహిళలు తమ భద్రత కోసం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఇలాంటి దారుణాలకు చెక్ పెట్టాలని కోరారు సంఘటనతో షాక్‌కు గురైన రామన్నగూడెం గ్రామంలో పోలీసులు రాత్రి నుంచే బలగాలను మోహరించి దర్యాప్తు ముమ్మరం చేశారు నిందితులను గుర్తించే దిశగా అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు ఈ నిరసన కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు గాండ్ల విజయ బండి మంజుల కనకం శాంతమ్మ పాశం రాణి తో పాటు మహిళలు అవారి రమ కొయ్యడి ఉపేంద్ర పాశం శ్రీలత పెరుమాళ్ళ సరిత చీకటి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయిలో మెరిసిన ఆదర్శ విద్యార్థి దీక్షిత్ మండలాన్ని గర్వపరిచిన ప్రతిభ

**గోవిజ్ఞాన పరీక్షలో దీక్షిత్**

**కన్సోలేషన్ బహుమతి సాధన**

**పాఠశాల యాజమాన్యం**

**శాలువా కప్పి ఘన సత్కారం**

**గోసేవ విజ్ఞాన్ ప్రముఖుల భేటీతో పాఠశాలలో హర్షం**

**గోపరిరక్షణపై విద్యార్థులకు**

**ప్రత్యేక అవగాహన కార్యక్రమం**

**దీక్షిత్ భవిష్యత్తు విజయాలకు**

**శుభాకాంక్షలు వెల్లువ**



**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 19** రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన పరీక్షలో ఆదర్శ పాఠశాల 9వ తరగతి బి సెక్షన్ విద్యార్థి సింగరం దీక్షిత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండలానికి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చాడని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఉపేందర్ రావు తెలిపారు గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గోసేవ విభాగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పరీక్షలో రాష్ట్రస్థాయిలో కన్సోలేషన్ బహుమతి గెలుచుకున్న నేపథ్యంలో గోసేవ విజ్ఞాన్ ప్రముఖ్ కందాళం కృష్ణమూర్తి సహ ప్రముఖ్ శ్రీనివాస్ రావు స్వయంగా పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల సమక్షంలో దీక్షిత్‌కు చెక్కు రూపంలో బహుమతి అందజేసి శాలువా కప్పి సత్కరించడంతో పాఠశాలలో హర్షాతిరేకం నెలకొంది అనంతరం పాఠశాల విద్యార్థులకు గో పరిరక్షణ గో సంపద సంరక్షణపై అవగాహన పెంపొందించే అంశాలను ప్రముఖులు ప్రత్యేకంగా వివరించారు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు యుగంధర్ విద్యార్థి తండ్రి నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టవిరుద్ధం -అమ్మాయిల విద్యాభద్రత పై అవగాహన

**అంగన్వాడీ టీచర్స్ మహేశ్వరీ/లక్ష్మి, లు**

**విలేజ్ సెక్రెటరీ శేఖర్**

**బేటీ బచావో - బేటీ పడావో' కార్యక్రమం మాజీ**

**సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ ఉపసర్పంచ్ వేణు నాయక్**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 20** షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం మెలగూడ తండా గ్రామంలోని మహిళా, శిశు సంక్షేమస్కూల్ లో ఆధ్వర్యంలో 'బేటీ బచావో %-% బేటీ పడావో,' కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్న కిశోర బాలికలకు అమ్మాయిల విద్యాభద్రత, హక్కులు, అభివృద్ధి, బాల్యవివాహాల నివారణపై అవగాహన కల్పించారు.బాల్యవివాహాలు జరగకుండా ఉండటం ప్రతి పౌరుడి బాధ్యతని, ఒకవేళ బాల్యవివాహం గురించి తెలిసినా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కు సంప్రదించాలని విద్యార్థులకు వివరించారు.అవగాహన కార్యక్రమంలో "బాల్యవివాహాలు నిషేధించండి %-% బాల్యాన్ని రక్షించండి" నినాదంతో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అదనంగా సేవ్ గర్ల్స్ %-% సేవ్ నేషన్ అనే శీర్షికతో డ్రాయింగ్, వ్యాసరచన, మాట్లాడటం, పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.
ఈ సందర్భంగా బాల్య వివాహాలు, శిశు విక్రయాలపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు.... కార్యక్రమంలో విద్యార్థినిలు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు మాజీ వార్డ్ మెబార్స్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలం గిరిప్రదక్షిణ

## ఆత్మను తాకే గొప్ప అనుభూతి

**అరుణాచలం.. ఎర్రని కొండ, పాపాల్ని కాల్చే అగ్ని**

**14 కిలోమీటర్ల ఆత్మశుద్ధి యాత్ర**

**మనిషిని నాశనం చేసేది బాహ్య శక్తి కాదు..అంతర్గత అహంకారమే**

**పుణ్య క్షేత్రాన్ని దర్శించుకున్న షాద్‌నగర్ జర్నలిస్ట్ లు దిర్శిణం శంకర్, సురేందర్, భాస్కర్, అగ్గనూర్ బస్వం**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 20** తమిళనాడు రాష్ట్రంలోని తిరువన్నమలై జిల్లాలోపంచభూతాల్లో అగ్ని తత్వానికి ప్రతీకగా నిలిచే అరుణాచలేశ్వరుడు జ్యోతిర్లింగ స్వరూపంలో భక్తులను ఆహ్వానించే పుణ్యక్షేత్రం. ఈ అనన్యమైన ఆధ్యాత్మిక శక్తికేంద్రాన్ని ఇటీవల షాద్‌నగర్‌కు చెందిన జర్నలిస్టులు జంగిల్ సురేందర్, మనతెలంగాణ రిపోర్టర్ భాస్కర్ తదితరులు దర్శించుకున్నారు. 14 కిలోమీటర్ల గిరిప్రదక్షిణతో పాటు ఆలయ దర్శనం.. గొప్ప అనుభూతి లభించిందని పేర్కొన్నారు.అరుణాచలం.. ఎర్రని కొండ, పాపాల్ని కాల్చే అగ్నిఅరుణాచలం అంటేనే ఎర్రని కొండ. భక్తుల నమ్మకంలో ఇది మనిషిలోని రుణాలను, పాపాలను,అహంకారం–అసూయలను అగ్నిలా కాల్చి శుద్ధి చేసే మహాశక్తి కేంద్రం.ఇక్కడి గిరిని ఒక్కసారి ప్రదక్షిణ చేస్తే.. సాక్షాత్తు శివుడిని ప్రదక్షిణ చేసినట్టే అని పురాణ వచనం. రమణ మహర్షి సైతం "గిరి వలెం అంటే శివుడు వలెం" అని గిరిప్రదక్షిణ మహిమను కొనియాడారు.

**14 కిలోమీటర్ల ఆత్మశుద్ధి యాత్ర**

సుమారు 14 కిలోమీటర్ల మేర నడక దూరం. ఇటీవల ప్రత్యేకంగా నిర్మించిన కాలిబాట వల్ల భక్తులకు మరింత సౌకర్యంగా మారింది. రాత్రి లేదా తెల్లవారుజామునే ఎక్కువమంది ప్రదక్షిణకు బయలుదేరుతారు. మార్గమధ్యలో ఎనిమిది ముఖ్య లింగాల దర్శనం, రమణాశ్రమం, నంది రూపంలో కనిపించే కొండ శిఖరం.. ప్రతి చోటా ఒక ప్రత్యేక శక్తి, ప్రతి అడుగులోనూ శివసాన్నిధ్యం.పాదరక్షలు లేకుండా, శివనామ స్మరణతో నడిచే ప్రదక్షిణ.. పాప విమోచనం, మనో శుద్ధి, శాంతి ధైర్యం సిద్ధిస్తాయని ప్రజల విశ్వాసం.అపూర్వమైన పుణ్యఫలాన్ని ఇస్తుందని భక్తుల విశ్వాసం. అహంకారం, అసూయకు అగ్నికి ఆహుతి

అరుణాచలం గిరిప్రదక్షిణ ఒక సాధారణ నడక కాదు..మనసులోని చెడు భావాలకు అగ్నిపరీక్ష. అహంకారం, అసూయ, కోపం, ద్వేషం.. ఇవన్నీ ఈ అగ్ని జ్యోతిర్లింగం ముందు కరిగిపోతాయని భక్తుల నమ్మకం.ప్రదక్షిణ ముగిసిన తర్వాత మనసు అమోఘంగా తేలికవుతుంది.. ఇదే ఈ యాత్ర యొక్క అతి పెద్ద అద్భుతమని జర్నలిస్ట్ శంకర్ అన్నారు.ప్రతి అడుగూ హృదయాన్ని తాకింది. మనసు శాంతించింది, ఆలోచనలు శుద్ధమయ్యాయి. జీవితంలో ఒక్కసారైనా అరుణాచల గిరిప్రదక్షిణ చేయాల్సిందే.. ఇది కేవలం యాత్ర కాదు, ఆత్మాన్వేషణ అని షాద్‌నగర్ జర్నలిస్ట్ దిర్శిణం శంకర్ భావోద్వేగంగా చెప్పారు. ఇప్పుడు పుణ్యక్షేత్రం ప్రత్యేకత గిరి ప్రదక్షిణలు 8 లింగాలు ఉన్నాయి. ఒక్కొక్క దానికి ఒక్కొక్క ప్రత్యేకత దాగి ఉంది. యమలింగం, నైరుతి లింగం, వరణాలింగం, వై వ్యాస లింగం, ఇంద్ర లింగం, ఈశాన లింగం, నృసింహా లింగాలను దర్శించడం ద్వారా 8 దిక్కుల దేవతలను దీవెనలు లభిస్తాయని పురాంతాలు చెబుతున్నాయి.

మనిషిని నాశనం చేసేది బాహ్య శక్తి కాదు..అంతర్గత అహంకారమే

మనిషిని ఎవ్వరూ నాశనం చేయరు.అహంకారం, అసూయ, ద్వేషం , లోభం మనసులోకి చొరబడితే%ౌ% మనిషి స్వయంగా తన జీవితం నాశనం చేసుకుంటాడు.ఇవి దరిచేరనీయకుండా జీవిస్తే మనిషి జీవితం పరిపూర్ణమవుతుందని శంకర్ ఈ యాత్ర అనుభూతిని తెలిపాడు.అరుణాచలేశ్వరుని కృపాకటాక్షం అందరిపై ఉండాలని కోరుకుంటూ%ౌ%ఈ పుణ్యయాత్ర అతని హృదయంలో చెరగని జ్ఞాపకంగా నిలిచిందన్నారు.

## అత్యధిక కాలం పనిచేసిన టాప్ 10

## సీఎంలు వీరే- పదోసారి ప్రమాణం చేసిన

## నీతీశ్ స్థానం ఎంతంటే?

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీయే కూటమి ఘన విజయం సాధించడంతో జనతాదళ్ (యునైటెడ్) నేత, ప్రస్తుత సీఎం నీతీశ్ కుమార్ మరోసారి ఆ పదవిని అలంకరించారు. ఫలితంగా ఆయన పదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. దేశంలో వేరే ఏ నాయకుడు ప్రభుత్వాధినేతలుగా ఇన్నిసార్లు ప్రమాణస్వీకారం చేయలేదు. అలాగే అత్యధికకాలం బిహార్‌ను పాలించిన నేతగా సీఎం నితీశ్‌కుమార్, తన రికార్డును మరింత బలోపేతం చేసుకున్నారు. అయితే సుధీర్ఘకాలం ముఖ్యమంత్రి పదవిలో ఉన్న నేతల్లో ప్రస్తుతం ఆయన స్థానం 8గా ఉంది. ఈ నేపథ్యంలో దేశంలో ఒకే రాష్ట్రానికి ఎక్కువసార్లు, ఎక్కువ కాలం సీఎంగా పనిచేసిన తొలి 10 మంది నేతలు ఎవరు? ఎన్నేళ్లు పరిపాలించారు? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

పవన్ కుమార్ చామ్లింగ్, సిక్కిం

సిక్కిం రాష్ట్రానికి పవన్ కుమార్ చామ్లింగ్ ఏకంగా 25 ఏళ్లు సీఎంగా పనిచేసి అరుదైన ఘనతను సాధించారు. 1994 డిసెంబరు 12 నుంచి 2019 మే 26 వరకు ఆయన పార్టీ సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ వరుసగా ఐదుసార్లు ఎన్నికల్లో గెలిచింది.

నవీన్ పట్నాయక్, ఒడిశా

ఒడిశాకు నవీన్ పట్నాయక్ ఏకంగా 24 ఏళ్ల పాటు సీఎంగా పనిచేసి రికార్డ్ సృష్టించారు. 2000 మార్చి 5 నుంచి 2024 జూన్ 12 వరకు ముఖ్యమంత్రిగా సేవలందించి రికార్డు విషయంలో దాదాపుగా చామ్లింగ్‌ను చేరుకున్నారు. 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పార్టీ బిజూ జనతా దళ్ ఓడిపోవటంతో నవీన్ పట్నాయక్ పాలన ముగిసింది.

జ్యోతి బసు, బంగాల్

బంగాల్‌కు జ్యోతి బసు సుమారు 23 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 1977 జూన్ 21 నుంచి 2000 నవంబర్ 5 వరకు పదవిలో ఉన్నారు. భారతదేశంలో రాజకీయ చతురత కలిగిన నాయకుల్లో ఒకరిగా ఆయనకు మంచి పేరుంది. సీఎంగా ఉన్నప్పుడే ఆయనకు ప్రధానమంత్రి పదవిని చేపట్టే అవకాశం వచ్చినా, కానీ, ఆయన సున్నితంగా తిరస్కరించారు.

గెగాంగ్ అపాంగ్, అరుణాచల్ ప్రదేశ్

అరుణాచల్ ప్రదేశ్ రాజకీయాల్లో గెగాంగ్ అపాంగ్ చెరగని ముద్ర వేశారు. ఆయన రెండు వేర్వేరు సార్లు కలిపి దాదాపు 22 ఏళ్లు సీఎంగా కొనసాగారు. 1980 జనవరి 18 నుంచి 1999 జనవరి 19 వరకు మొదటి దఫా పాలన సాగగా, ఆ తర్వాత 2003 ఆగస్టు 3 నుంచి 2007 ఏప్రిల్ 9 వరకు రెండోసారి పదవిలో ఉన్నారు.

లాల్ థన్హావ్లా, మిజోరం

మూడు వేర్వేరు పర్యాయాల్లో లాల్ థన్హావ్లా మిజోరం రాష్ట్రానికి 22 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన పాలనలో రాష్ట్ర రోడ్ నెట్‌వర్క్‌లు, విద్యా సంస్థలు, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల అభివృద్ధి బాగా జరిగిందనే పేరుంది.

వీరభద్ర సింగ్, హిమాచల్ ప్రదేశ్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరభద్ర సింగ్ హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం సేవలు అందించారు. నాలుగు వేర్వేరు దఫాల్లో 21 ఏళ్లు ఆ పదవిలో కొనసాగారు.

మాణిక్ సర్కార్, త్రిపుర

త్రిపుర రూపురేఖల్ని మార్చినట్లుగా చెప్పే మాణిక్ సర్కార్ నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. 1998 మార్చి 11 నుంచి 2018 మార్చి 9 వరకు పదవిలో కొనసాగారు. మొత్తంగా 19 ఏళ్లు ఆ బాధ్యతల్లో ఉన్నారు.

నీతీశ్ కుమార్, బిహార్‌హార్‌లో అత్యధిక కాలం పనిచేసిన సీఎం నీతీశ్ కుమార్, ఇప్పటి వరకు దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు

# జాగృతి అధ్యక్షురాలు కవిత షాద్‌నగర్ నియోజకవర్గ పర్యటన

**కమ్యూనిటీ ఆసుపత్రి సమస్యలపై సీఎం**

**స్పందించాలని డిమాండ్**

**త్వరితగతిన 100 పడకల ఆసుపత్రిని**

**వినియోగం లోకి తీసుకురావాలి**

**జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్**

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 20** జాగృతి అధ్యక్షురాలు కవిత గురువారం షాద్ నగర్ నియోజకవర్గాన్ని పర్యటించారు. ఈ సందర్భనలో భాగంగా షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రిని పరిశీలించి అక్కడ నెలకొన్న సమస్యలను స్వయంగా ఆరా తీశారు. రోగులతో మాట్లాడి, విభాగాల వారీగా పరిస్థితులను తెలుసుకున్నారు.కవిత మాట్లాడుతూ....ప్రస్తుతం ఆసుపత్రిలో పైకప్పులు పెచ్చులూడిపోతుండటం, ప్రాథమిక సదుపాయాల కొరత, పరికరాల పనితీరు దెబ్బతినడం బాధాకరమని పేర్కొన్నారు. 28 మంది వైద్యులు ఉండాల్సిన చోట కేవలం 12 మంది మాత్రమే పనిచేస్తున్నారని, అయినప్పటికీ తక్కువ సిబ్బందితో రోగులకు సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందిని ప్రశంసించారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని ప్రాధాన్యతగా తీసుకుని వెంటనే పూర్తి చేసి ప్రజల వినియోగానికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టులను తక్షణమే భర్తీ చేస్తే మాత్రమే రోగులకు నాణ్యమైన వైద్యం అందుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రులకు ఎక్కువగా నిరుపేద ప్రజలే వస్తారు. అలాంటి వారికి ప్రేమతో, కరుణతో సేవలు అందించడం ఎంతో ముఖ్యం. ఇది సాధన కాకుండా సేవ భావనతో ముందుకు వెళ్లాలి" అని సూచించారు.అలాగే గత ప్రభుత్వం కేసీఆర్ కిట్‌ను నిలిపివేయడం చాలా బాధాకరమని, ఈ పథకం వేలాది గర్భిణీ స్త్రీలకు ఎంతో ఉపయుక్తంగా ఉందని ఆమె గుర్తు చేశారు. ఆ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఆసుపత్రి సిబ్బంది






సమస్యలపై కూడా రాష్ట్ర ప్రభుత్వ దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.కవిత పర్యటనలో స్థానిక నాయకులు పాండురంగారెడ్డి,తెలంగాణ జాగృతి షాద్ నగర్ నియోజకవర్గం ఇన్చార్జి సీమల రమేష్ కురుమ, తెలంగాణ జాగృతి ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ముస్తఫా, వైద్య అధికారులు, జాగృతి సభ్యులు పాల్గొన్నారు.

# సమాజంలో ప్రేమ వివాహాలు నేరం కాదు

**మానవ మృగాలను వదిలిపెట్టే ప్రసక్తే లేదు**

**ఎర్ర రాజశేఖర్ హత్యపై పూర్తిస్థాయి**

**విచారణ జరిపిస్తాం**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఎల్లంపల్లి గ్రామంలో హత్యకు గురైన రాజశేఖర్**

**కుటుంబానికి పరామర్శ**

**తక్షణ సాయం కింద రూ.**

**50వేల చెక్కు అందజేత**

**అట్రాసిటీ బాధితులకు ప్రభుత్వ**

**సహకారమందేలా చూడాలని ఆర్డీఓకు ఆదేశం**

**బాధిత కుటుంబానికి రెండు**

**ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**ఎర్ర రాజశేఖర్ హత్యను తీవ్రంగా**

**ఖండించిన కాంగ్రెస్ పార్టీ**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 20** సమాజంలో ప్రేమించి పెళ్లి చేసుకోవడం నేరం కానే కాదని, రాజ్యాంగం కల్పించిన హక్కును అదేవిధంగా పూర్తి స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి వర్తిస్తుందని కుల ద్రహంకారంతో దళితుడు ఎర్ర రాజశేఖర్ ను హత్య చేయడం అత్యంత దారుణమని దీనిపై ప్రభుత్వం అత్యంత కఠిన చర్యలు తీసుకుని బాధితులకు అండగా నిలబడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎస్సీ విభాగం కాంగ్రెస్ నాయకులు బాదేపల్లి సిద్ధార్థ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్రోళ్ల సురేందర్, యువ నాయకుడు జాంగారి రవి, సీనియర్ నేత ఎర్రోళ్ల జగన్ సింగపాగ అనిల్ కుమార్ నాగి సాయిలు బొరిగి నరేందర్ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, కొమ్ము కృష్ణ తదితరుల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, యువ నేత కేకే కృష్ణ బీసీ సెల్ అధ్యక్షుడు జాకారం చంద్రశేఖర్ ఎల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భవాని మల్లేష్ తదితరులు ఎమ్మెల్యే వెంటా గ్రామాన్ని సందర్శించారు.

**రాజశేఖర్ కుటుంబాన్ని ఆదుకుంటాం**

హత్యకు గురైన దళితుడు ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే వేలపల్లి శంకర్ స్పష్టం చేశారు. రాజశేఖర్ తండ్రి మల్లేష్, భార్య వాణి తదితర కుటుంబ సభ్యులతో ఆయన గ్రామంలో సమావేశం అయ్యారు. ఆ కుటుంబానికి తన సొంతంగా 50వేల రూపాయలు ఖర్చుల నిమిత్తం అందజేశారు. అట్రాసిటీ బాధితులకు ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ను అందేలా చూడాలని ఆర్డిఓ సరితకు ఫోన్లో ఆదేశించారు. వెంటనే గ్రామాన్ని సందర్శించి వారికి ఉన్న సమస్యలు ప్రభుత్వపరంగా అన్ని తీర్చాలని వీరికి బ్యాంకు ఖాతా లేదని దానిని వెంటనే తెరిపించి వారికి బెనిఫిట్ సందేలా చూడాలని ఆర్డిఓకు ఎమ్మెల్యే ఫోన్ ద్వారా ఆదేశించారు. సమాజంలో ఇలాంటి చర్యలను ఎవరు హర్షించరని ఒక దళితుడు ప్రేమించాడని అతన్ని ఘోరంగా చంపడం సభ్య సమాజం తలదించుకునే చర్య అని అన్నారు. సమాజంలో తనకు నచ్చిన విధంగా ప్రేమించడం తప్పు కాదని ఇద్దరు పరస్పరం ప్రేమించుకున్నప్పుడు ఆ తప్పు ఒకరిపై నెట్టి అతని చంపడం హేయమైన చర్యని ఖండించారు. రాజ్యాంగంలో అందరికీ పూర్తి స్వేచ్ఛ ఉందని ప్రేమించుకోవడం నేరం కానే కాదని ఆ మాటకొస్తే తన ఇంట్లో కూడా సభ్యులు ప్రేమ వివాహం చేసుకున్నారని సమాజంలో ఎంతోమంది ప్రేమ వివాహాలు చేసుకుని ఎంతో అన్యోన్యంగా జీవిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఎర్ర రాజశేఖర్ ను హత్య చేసిన వారిని పోలీసులు వెంటనే పట్టుకొని ఎనిమిది మందిని రిమాండ్ కు తరలించడం జరిగిందని వారికి కోర్టులో శిక్ష పడేవిధంగా కూడా ప్రభుత్వం పూర్తిస్థాయిలో అధికార యంత్రాంగం సహకరిస్తుందని బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

**వాడికి ఊరే తెలియదు సారూ**

చనిపోయిన తన కొడుకు ఎర్ర రాజశేఖర్ కు ఊరే సరిగా తెలియదని అతను షాద్ నగర్ లో ఏవో చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడని 30 ఏళ్ల క్రితమే ఊరు విడిచిపెట్టి వెళ్లిపోయామని ఈ మధ్యకాలంలో తాను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి రిటైర్ అయ్యాక ఇల్లు కట్టుకొని ఊర్లో ప్రశాంతంగా ఉందామని భావించామని ఇంతలోనే ఈ ఘోరం జరిగిందని రాజశేఖర్ తండ్రి మల్లేష్ ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబానికి ఎన్నో సమస్యలు ఉన్నాయని ఆర్థికంగా భూముల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ప్రభుత్వం తగిన దృష్టితో తనకు న్యాయం చేయాలని హంతకులను కఠినంగా శిక్షించాలని తండ్రి ప్రాధేయపడ్డారు. తన కుమారుడి దినాల కార్యక్రమాల కోసం తన చిన్న కుమారుడు చంద్రశేఖర్ ఊరికి రప్పించాలని అతనికి ప్రభుత్వం అండగా నిలబడాలని కాంగ్రెస్ పార్టీ అధికారులు నాయకులు తన కుటుంబాన్ని రక్షించాలని మల్లేష్ ఎమ్మెల్యే ఎదుట ప్రాదేయపడ్డారు.

**చంద్రశేఖర్ కు రక్షణ కల్పిస్తాం**

గ్రామానికి చెందిన ఇతర కులానికి చెందిన అమ్మాయి భవానీని వివాహం చేసుకున్న చంద్రశేఖర్ కు అతని కుటుంబానికి అందరికీ రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వాన్నిదని పోలీసులకు ఇదివరకే తాను ఆదేశించినట్లు తెలిపారు. దిన వారాల కోసం చంద్రశేఖర్ గ్రామానికి వస్తే వారికి పూర్తిస్థాయిలో అండగా నిలబడాలని కాంగ్రెస్ పార్టీ దళిత సంఘం నాయకులు బాదేపల్లి సిద్ధార్థ, జంగారీ రవికి సూచించారు. కష్టకాలంలో ఈ కుటుంబానికి అండగా ఆసరాగా నిలబడాలని వీరికి ప్రభుత్వం తరఫున అందే ప్రతి సహాయంలో దగ్గర ఉండి మరి చూసుకోవాలని స్థానిక కాంగ్రెస్ నేత జంగారీ రవికి ఆదేశించారు. అనంతరం 50 వేల రూపాయల చెక్కును మృతుడి భార్య వాణి అదేవిధంగా తండ్రి మల్లేష్ చేతుల మీదుగా ఎమ్మెల్యే చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు కరొల్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ సీనియర్ నేత బాధేపల్లి సిద్దార్థ, కాంగ్రెస్ పార్టీ ఎస్సి తాలూక యువ నేత జాంగారి రవి, ఎస్సి సెల్ సీనియర్ నేత ఎరోళ్ళ జగన్, టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షుడు సింగపాగ అనిల్ కుమార్ , ఫరూఖ్ నగర్ మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు నాగి సాయిలు, కొందూర్గ్ ఎస్సి సెల్ అధ్యక్షుడు బోరిగే నరేందర్ , మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బాబర్ అలీ ఖాన్,రఘు నాయక్, కృష్ణ రెడ్డి, తిరుపతి రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, యువ నేత కేకే కృష్ణ, బిసి సెల్ అధ్యక్షుడు జాకరం చంద్ర శేఖర్, ఏల్లం పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భవాని మల్లేష్, నేతలు రవీందర్ రెడ్డి, కుర్వా బాలరాజు , మామిడి జగన్ రెడ్డి, మహేష్ , గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షుడు వేణు గోపాల్, కాంగ్రెస్ పార్టీ నేతలు కట్ట వెంకటేష్ గౌడ్ ,ఖదీర్, ముబరక్, అంబటి రాజు, వెంకటేష్ గుప్త, అబ్దుల్ సాజిద్, లింగారెడ్డి గూడ అశోక్, తదితరులు పాల్గొన్నారు.